


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 28-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 166 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ప్రజలే నా దేవుళ్లు



జీవితంలో ఏ స్థాయికి చేరుకున్నా ఎక్కడి నుంచి వచ్చామని అన్నది మాత్రం మరిచిపోకూడదు. ఎప్పుడూ కష్టాలకు వెరవకూడదు, కలిసొచ్చినప్పుడు ఆనంద పడరాదు.. రెండింటి మధ్య సమతుల్యం పాటిస్తేనే నిలబడడం ఎవరికైనా సాధ్యం. అను నిత్యం విద్యార్థిలా నేర్చుకుంటూ ఉంటేనే ఎందులోనైనా రాణిస్తారు

-- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

- కష్టాలకు భయపడను .. నేనెప్పుడూ నిత్య విద్యార్థినే
- ఉన్నతస్థాయికి చేరినా మూలాలు మర్చిపోకూడదు
- వైఎస్సార్‌తో రాజకీయాలలో హుందాగా వ్యవహరించా
- సమన్వయ కమిటీ సమావేశంలో చంద్రబాబు నాయుడు
- సీఎం చంద్రబాబు 40 ఏళ్ల ప్రస్థానంలో ఎత్తుపల్లాలు
- శ్రీదేవికి మృతికి సంతాపం

అమరావతి: దేశంలో ఏ నాయకుడూ ఎదుర్కోనన్ని సంక్షోభాల్ని తాను ఎదుర్కొన్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన రాజకీయ ప్రస్థానం 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోస్ట్ ఇంపార్టెంట్ స్టేట్‌గా తాను తయారు చేశానని చెప్పారు. 2004 ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యల గురించి ఎన్నోపోరాటాలు చేశానని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రం విడిపోయాక కూడా రెండు ప్రాంతాల్లో తనను గౌరవించారని అన్నారు. విభజన సమయంలో ఏపీకి జరిగిన అన్యాయంతో తనకు చాలా బాధ కలిగిందని చంద్రబాబు అన్నారు.

దేశంలో ఒక్కో పార్టీకి ఒక్కో సిద్ధాంతం ఉండేదని.. ఎన్టీఆర్ తెలుగుదేశం పెట్టేటప్పుడు తమ సిద్ధాంతం ఏమిటని అంతా అడిడితే... సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు తప్ప వేరే సిద్ధాంతాలు లేవని ఎన్టీఆర్ చెప్పారని సీఎం గుర్తుచేశారు. ప్రజల జీవన ప్రమాణాలు బాగుండి వారు ఆనందంగా గడిపే వాతావరణం కల్పించే ప్రభుత్వాలే మనుగడ సాధిస్తాయన్నారు. ఇందులో తేడా ఉంటే ఎవరూ తమని గుర్తుపెట్టుకోరన్నారు. టీడీపీకి ముందు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో అవకాశాలు వచ్చాయని.. అయితే వారు కాసుల కోసం కక్కుర్తి పడి వాటిని దుర్వినియోగం చేసుకున్నారన్నారు. సమాజం శాశ్వతమన్న సంగతి ప్రతిఒక్కరూ గుర్తించాలని.. అందుకే ఎన్ని ఇబ్బందులు వచ్చినా తమ పార్టీ మనుగడ సాధించిందన్నారు. కొన్ని సందర్భాల్లో తాము కూడా కఠిన నిర్ణయాలు తీసుకున్నామని వాటి గురించి ప్రజలకు అర్థమయ్యేలా చేశామన్నారు. 2004 నుంచి పదేళ్లు కూడా తామే అధికారంలో తరువాయి 2లో

# కేసును మూసేస్తున్నాం



- శ్రీదేవి మృతదేహానికి ఎంబామింగ్ ప్రక్రియ పూర్తి
- భౌతికకాయాన్ని పంపేందుకు క్లీరెన్స్
- పత్రాల అప్పగింత .. దుబాయ్ పోలీసుల వెల్లడి
- నేడు అంత్యక్రియలు
- తరలివస్తున్న అభిమానులు, సినీ ప్రపంచం

దుబాయ్: శ్రీదేవి మృతి కేసులో విచారణ ముగిసిందని.. ఈ కేసును మూసివేస్తున్నట్లు దుబాయ్ పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో విచారణ ముగిసిందని దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్ వెల్లడించింది. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఆమె స్పృహకోల్పోవడంతో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు మునిగి చనిపోయింది. ఇక ఈ కేసు ముగిసింది అని దుబాయ్ మీడియా సెంటర్ ట్వీట్ చేసింది. కేసు ఓ కొలిక్కి రావడంతో శ్రీదేవి భౌతికకాయాన్ని కుటుంబీకులకు అప్పగించేందుకు క్లియరెన్స్ లభించింది. దీన్ని బట్టి చూస్తే మొత్తానికి శ్రీదేవి భౌతికకాయం ముంబయికి చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఆమె పార్థివదేహాన్ని స్వాధీనం చేసుకునేందుకు శ్రీదేవి మేనల్లుడు సౌరభ్ మల్హోత్రా ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడి నుంచి భౌతికకాయాన్ని ఎంబామింగ్ ప్రక్రియకు తరలించారు.

శనివారం రాత్రి శ్రీదేవి దుబాయ్‌లోని జుమైరా ఎమిరేట్స్ హోటల్‌లో మరణించిన సంగతి తెలిసిందే. ఆమె గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కానీ ఫోరెన్సిక్ నివేదికలో ఆమె ప్రమాదవశాత్తు బాత్‌టబ్‌లో పడి చనిపోయినట్లు వెల్లడైంది. దాంతో శ్రీదేవి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దాంతో విచారణ నిమిత్తం కేసును దుబాయ్ పోలీసులు పబ్లిక్ ప్రాసిక్యూషన్‌కు అప్పగించారు. పూర్తి విచారణ అనంతరం భౌతికకాయాన్ని భారత దేశానికి తరలించేందుకు క్లియరెన్స్ పత్రాలు జారీ చేశారు.




# పీఎన్‌బీ స్కాం బాంబు..

- మరో 1,300 కోట్లు ముంచేశాడు..!
- నీరవ్ మోదీవి మోసపూరిత లావాదేవీలే

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు మరో బాంబు పేల్చింది. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అనధికార మోసపూరిత లావాదేవీల వ్యవహారం మరొకటి వెలుగులోకి వచ్చినట్లు పేర్కొంది. ఇప్పటి వరకూ వెలుగుచూసిన నీరవ్ మోదీ మోసపూరిత లావాదేవీలకు అదనంగా రూ.1,332 కోట్ల మేరకు అనధికార లావాదేవీలు గుర్తించినట్టు వెల్లడించింది. దీంతో నీరవ్ మోదీ మోసపూరిత లావాదేవీల మొత్తం రూ.12,622 కోట్లకు చేరింది. కొత్తగా వెలుగుచూసిన అదనపు లావాదేవీల వ్యవహారాన్ని సోమవారం రాత్రి స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు పీఎన్‌బీ తెలియజేసింది.



# కాంగ్రెస్ ఘన విజయం; బీజేపీ డీలా

చండీగఢ్: పంజాబ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. తాజాగా జరిగిన లుధియానా నగర పాలక ఎన్నికల్లో హస్తం పార్టీ సత్తా చాటింది. శిరోమణి అకాలీదళ్-బీజేపీ కూటమి రెండో స్థానంలో సరిపెట్టుకుంది. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు మరోసారి భంగపాటు ఎదురైంది.

లుధియానాలో 95 వార్డులకు జరిగిన ఎన్నికల ఫలితాలను మంగళవారం ప్రకటించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ తొమ్మిది కేంద్రాల్లో కౌంటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ 61 వార్డుల్లో ఘన విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అకాలీదళ్ 11, బీజేపీ 10 స్థానాలు దక్కించుకున్నాయి. లోక్ ఇన్సాఫ్ పార్టీ 7 చోట్ల గెలిచింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్థానానికే పరిమితమైంది. స్వతంత్రులు నాలుగు తరువాయి 2లో

# సీఎం కేసీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

కరీంనగర్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్.. తృటిలో పెను ప్రమాదం నుంచి బయటడ్డారు. మంగళవారం (ఫిబ్రవరి 27) ఉదయం కరీంనగర్‌లో ఆయన ప్రయాణిస్తున్న హెలీకాప్టర్ టేకాఫ్ కావడానికి కొద్ది సమయం ముందు పొగలు వచ్చాయి.

కమ్యూనికేషన్ బ్యాటరీ కిట్ బ్యాగ్ నుంచి పొగలు వస్తున్నట్టుగా గుర్తించిన భద్రతా సిబ్బంది.. వెంటనే దాన్ని దూరంగా తీసుకెళ్లి పడేశారు.

దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం.. సీఎం కేసీఆర్ యథావిధిగా ఆదిలాబాద్ జిల్లా ముర్మూర్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ప్రమాదంపై తరువాయి 2లో

# ఇంత తతంగం జరుగుతుంటే కేంద్రమేం చేస్తోంది?

## మోదీ సర్కార్‌పై శత్రుఘ్న సిన్హా ఫైర్..!



న్యూఢిల్లీ: పీఎన్‌బీకి రూ.11.400 కోట్ల రూపాయలు ఎగ్గొట్టి వేదేశాలు చెక్కేసిన నీరవ్ మోదీ బడా స్కామ్‌లో బీజేపీపై ఆ పార్టీ అసంతృప్తి నేత శత్రుఘ్న సిన్హా ఘాటు విమర్శలు చేశారు. ఇంత భారీ కుంభకోణం కేంద్రానికి ఎలా తెలియకుండా జరిగిందని నిలదీశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంపై రెండు ట్వీట్లలో ఆయన వరుస ప్రశ్నలు సంధించారు. 'నెహ్రూ హయాం నుంచి గత కాంగ్రెస్ తప్పిదాల వరకూ విమర్శించడం తెలిసిన మన ఘనత వహించిన నేతలు ఇప్పుడు పీఎన్‌బీ స్కామ్‌కు ఆడిటర్లను తప్పుపడుతున్నారు. 'ప్యూన్లను వదిలేయడం ఒకింత ఊరట' అంటూ ఎద్దేవా తరువాయి 2లో

## చిట్టివలస జూట్‌మిల్లు సమస్యపై మార్చి 20న

# విజయవాడలో ఉన్నత స్థాయి సమావేశం

- ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ఖరారు చేయాలని అధికారులకు సూచన
- బాయిలు ఖరారు అయిన వెంటనే పది రోజుల్లో చెల్లించాలని యాజమాన్యానికి సూచన
- అంతవరకూ ఆస్తులను విక్రయించవద్దని యాజమాన్యానికి సూచన
- అవకాశాన్ని బట్టి కంపెనీని పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: చిట్టివలస జూట్ మిల్లు ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల సమస్యపై వచ్చే నెల 20న విజయవాడలో కార్మిక శాఖ మంత్రి, కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఇపిఎఫ్., బోనస్., గ్రాట్యుటీ, డిపాజిట్ బకాయిలు ఉద్యోగులకు ఏ మేరకు చెల్లించాలో ఈలోపే ఖారారు చేయాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎంఎన్ వరహాల రెడ్డి, పిఎఫ్ కమిషనర్ ఇందిరాలను మంత్రి ఆదేశించారు. ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం చూపేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు ఆయన సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ లేబర్, పిఎఫ్ కమిషనర్, జూట్ మిల్లు చైర్మన్ కె.కె. బజోరియా, ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రి సమావేశమై ఉద్యోగలకు బకాయిల చెల్లింపు సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2009 ఏప్రిల్‌లో జూట్ మిల్లు లాకవుట్ చేసినప్పటి నుండి ఉద్యోగులకు తరువాయి 2లో



# చంద్రబాబు చేసిన ద్రోహంపై గళమెత్తండి



విజయనగరం : ఐదు కోట్లమంది రాష్ట్ర ప్రజల ఆకాంక్షయైన ప్రత్యేకహోదా కోరికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫణంగా పెట్టి రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను), విజయనగరం పార్లమెంటు పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్‌లు దుయ్యబట్టారు. వైసిపి అధినేత జగన్‌హోదాసాధనకు అలుపెరగని పోరాటం చేస్తున్నారని యువకులు, విద్యార్థులు జగన్‌బాటలో నడిచి హోదాకోసం పోరాడాలన్నారు. యువభేరీల ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకహోదా సాధనకు యువతను సిద్ధం చేశారని శ్రీనివాసరావు పేర్న్కొన్నారు.బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆనాడు యువకులు చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి గెలిపించి ముఖ్యమంత్రిని చేసారని గద్దెనెక్కిన చంద్రబాబు యువతను విస్మరించడం అన్యాయమన్నారు. యువతకు జాబ్‌లు రాలేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లానేతలు పిళ్ళా విజయ కుమార్, అంబళ్ల శ్రీరాములు నాయుడు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, డోల మన్మధకుమార్, యువనేతలు నీటుపల్లి పృధ్వి, భాస్కరవర్మ, రెడ్డి మనోజ్, బాలియోగి, రెడ్డి వెంకటేష్,ఇసరపు శేఖర్, జానా ప్రసాద్, దాడి శ్రీను, కరుమజ్జి సాయికుమార్, గొర్లె సురేష్, బొత్స మోహన్, లోహిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఉచిత కోచింగ్

విజయనగరం: రాష్ట్రప్రభుత్వం క్రిష్టయన్, మైనారిటీస్ కార్పరేషన్ ద్వారా జిల్లాలో క్రిష్టయన్, మైనారిటీస్‌లకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాదని జిల్లా క్రిష్టయన్, మైనారిటీస్ కార్పరేషన్ ఎడ్జిక్యూటివ్ డైరక్టర్ ఎం.షంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ టెక్నాలజీ, శ్రీమంత్రా టెక్నాలజీ ద్వారా హార్డ్‌వేర్, నెట్ వర్కంగ్, డస్కటాప్ పబ్లిషింగ్‌కంప్యూటర్ అసిస్టెంట్ కోర్సులలో ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ క్రిష్టయన్, ఆంగ్లో క్రిష్టయన్, ఇండియన్ క్రిష్టయన్, యువత ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నివాసితులై ఉండాలని వార్షిక ఆదాయం ఒక లక్షరూపాయలు గ్రామీణ, వాసులకు, 2 లక్షల రూపాయలు పట్టణవాసులకు మించి ఉండరాదని తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులకు ఆదాయ పరిమితి లేదన్నారు. స్థానిక తాహసిల్ధార్ నుంచి నివాస ధృవపత్రం కానీ, టెన్త్ క్లాస్ ధృవపత్రం కానీ ఉండాలని తెలిపారు. ఆధార్‌కార్డు ఫొటో తప్పనిసరిగా ఆన్ లైన్‌లో పొందుపర్చాలని పేర్కొన్నారు. అలాగే రెండు పాస్‌పోర్ట్ ఫొటోలులతో 7-03-18వ తేదీనాటికి దరఖాస్తులు పంపించాలని , కలక్టరేట్‌లోని సంబంధిత కార్యాలయంలో ఇతర వివరాలకు సంప్రదిచ్చవచ్చని లేదా 08922-230250, లేదా 9449901160 నెంబర్లు ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

## నాతవరం ఎస్సైగా వి.సత్యనారాయణ

నాతవరం : నాతవరం ఎస్సైగా వి.సత్యనారాయణ విధుల్లోకి చేరారు. ఈయన యలమంచిలి ట్రాఫిక్ ఎస్సైగా చేసి బదిలీపై నాతవరం వచ్చారు.

## దళితుల సంక్షేమానికి కృషి



చంద్రన్న ముందడుగు కార్యక్రమంలో పాల్గన్న ఎంపీపీ

నర్సీపట్నం : దళితుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. మంగళవారం గబ్బాడ గ్రామంలో చంద్రన్న ముందడుగు, దళిత తేజం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దళితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దళితుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, నాయకులు ఈర్లె రాజేశ్వరి, కోడి జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

## అయిదవ తరగతి ప్రవేశపరీక్షలు

విజయనగరం: బాలయోగి గురుకుల పాఠశాలలో అయిదవ తరగతి ఉమ్మడి ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర బాలయోగి పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ బి.చంద్రమతి తెలిపారు. 2016-17, 17-18 విద్యాసంవత్సరంలో 3వ, 4వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా 22వ తేదీనాటికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లక్ష రూపాయల వార్షికాదాయం గల తల్లిదండ్రుల పిల్లలకు ప్రవేశముంటుందని స్పష్టంచేశారు. విద్యార్థులు విజయనగరం జిల్లాకు చెందిన వారై ఉండాలని తెలిపారు. పాఠశాలకు 80 సీట్లు ఉంటాయని అందులో ఎస్సీలకు 72 శాతం, ఎస్టీలకు 5 శాతం బి.సిలకు 2 శాతం రిజర్వేషన్ కల్పించబడుతుందన్నారు. బాలుర పాఠశాలలు జిల్లాలో బాడంగా, కొప్పెర్ల, సాలూరు, పార్వతీపురంలో ఉన్నా యని, బాలికల పాఠశాలలు చీపురుపల్లి, నెల్లిమర్ల, వియ్యంపేట, వేపాడ, కొమరాడ, గరుగుబిల్లిలో ఉన్నాయని వివరించారు. దరఖాస్తుదారులు ఆన్ లైన్‌లో ఆధార్ నెంబరును అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ apgpcet. apeff.in లాగిన్ చేయాలని ఇతర వివరాలకు సంబంధిత ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షలకు పడక్బందీ ఏర్పాట్లు

యలమంచిలి రూరల్ : యలమంచిలిలో రెండు కేంద్రాల్లో ఈ నెల 28 నుంచి జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు పడక్బందీ ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కొక్కిరాపల్లి బాలికల గురుకుల పాఠశాలల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ నందిని తెలిపారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో జరగనున్న పరీక్షలకు సుమారు 1203 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 519 మంది, గురుకుల పాఠశాలలో 693 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సుమారు 34 తరగతి గదులు కేటాయించినట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో ఫర్నీచర్, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించామన్నారు. కేంద్రాలు వద్ద పరీక్షల నిర్వహణ తీరు పరిశీలించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనలు ప్రకారం పరీక్షలు నిర్వహించేందుకు గాను నిర్వహణాధికారులతో జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.






## ఐటిరిటర్న్ ధాఖలు విధానంపై అవగాహన



ఏయూ : ఆదాయపన్ను రిటర్న్ దాఖలుపై మంగళవారం వర్సిటీలో అవగాహన కార్యకమ్రం నిర్వహించారు. ఏయూ సెనేట్ మందిరంలో వర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి మాట్లాడుతూ ఆదాయపన్ను రిటర్న్పై అవగాహన కలిగి ఉంటూ ప్రతీ సంవత్సరం ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేయాలని సూచించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ వర్సిటీ ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉండే విధంగా, అవగాహన కల్పించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇ ఫైలింగ్ తదితర అంశాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు అవగాహన అందించారు. కార్యక్రమంలో ఆదాయపన్ను శాఖ అధికారులు టాక్స్ రిటర్న్‌ను ఇ ఫైలింగ్ విధానంలో చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమీషనర్ సీతల్ శిరీష్, ఎం.శివ శంకర్ నాయక్, ఎం.నవీన్‌కుమార్, డి.ఎస్ దుర్గానంద్‌లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఓ విజయ భారతి, ఉద్యోగులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం




విశాఖపట్నం: సుదీర్ఘంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్, రూరల్ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చంద్రబాబునాయుడు రాజకీయాలలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఖచ్చితంగా మిమ్ములను ఆదర్శంగా తీసుకొని మీ బాటలో నిలుస్తామని శాసన సభ్యులు అన్నారు. పార్టీ సంస్థాగత విషయాలు మరియు తాజా రాజకీయాలు, అనేక విషయాలను చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్‌బాబు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుతో అనుబంధం గూర్చి మాట్లా డారు. అనంతరం కేక్ కట్ చేసి సంతోషంతో లాంగ్ లివ్ చంద్రబాబు నాయుడు అని శాసనసభ్యులు స్లోగన్స్ ఇచ్చారు.

# మీ వెనుక మేమున్నాం

### విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వైయస్ఆర్ కాంగ్రెస్ హామీ



విజయనగరం: విద్యుత్ సంస్థలో గత 15 సం॥లుగా కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తూ అన్యాయమవుతున్న ఉద్యోగుల న్యాయపరమైన కోర్కెల సాధనకు చేస్తున్న పోరాటానికి వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పార్టీ జిల్లా రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను), విజయనగరం పార్లమెంటు అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్‌లు తమ సంఘీబావాన్ని ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక దాసన్నపేట విద్యుత్ భవన్ ఎదుట చేస్తున్న నిరాహారదీక్ష శిభిరాన్ని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను), విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం అద్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ మంగళవారము దీక్షా శిభిరాన్ని సందర్శించారు.వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తీసుకు వెళ్తామని, వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ సంస్థలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించడంతోపాటు వారి న్యాయ సమ్మతమైన డిమాండ్లను జగన్‌మోహనరెడ్డి పరిష్కరిస్తారని శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌లు ఉద్యోగులకు హామీ ఇచ్చారు.నిరాహారదీక్ష శిభిరాన్ని సందర్శించిన వారిలో వైసిపి జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములునాయుడు, అవనాపు విజయ్, పతివాడా సత్యనారాయణలున్నారు.

మొదటి పేజీ తరువాయి

## చిట్టివలస జూట్‌మిల్లు సమస్యపై మార్చి 20న

### విజయవాడలో ఉన్నత స్థాయి సమావేశం

చెల్లించాల్సిన బకాయిలు ఎంత అనేది ఖచ్చితంగా ఖరారు చేయాల్సి ఉందన్నారు. కార్మిక శాఖ, యాజమాన్యం చెపుతున్న లెక్కల విషయంలో ఏమాత్రం పొంతన లేకపోవడం, ఎంతో వ్యత్యాసం ఉండటాన్ని మంత్రి గమనించి, ఉద్యోగులకు ఖచ్చితంగా ఏ మేరకు బకాయిలు చెల్లించాలో అధికారులు ఖరారు చేయాలని ఆదేశించారు. ఖరారైన బకాయిలు, వాటి చెల్లింపులపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు పర్చేందుకు వచ్చే నెల 20న జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకు సిద్ధంగా జూట్ మిల్లు యాజమాన్యం కూడా సిద్ధం కావాలని చైర్మన్ కె.కె. బజోరియాను ఆయన కోరారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది రోజుల్లోనే బకాయిలు చెల్లించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయనకు సూచించారు. ఉద్యోగుల విజ్ఞాపనపై బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించేంత వరకూ ఆస్తులను విక్రయించవద్దని యాజమాన్యానికి ఆయన సూచించారు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవకాశానిన బట్టి కంపెనీని పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని జూట్ మిల్లు చైర్మన్‌ను మంత్రి కోరారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన సేల్, కమర్షియల్, ప్రాపర్టీ ట్యాక్స్‌ల విషయంలో ప్రభుత్వం కొంత మేరకు మినహాయింపు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని చైర్మన్‌ను మంత్రిని కోరారు. వచ్చే నెల 20న జరిగే సమావేశంలో ఈ అంశంపై కూడా చర్చిస్తామని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల క్రితం మూతపడిన చిట్టివలస జూట్ మిల్లు సమస్యను పరిష్కరించేందుకు తొలిసారిగా ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యోగుల డిమాండ్లు, సమస్యలకు ఒక్కసారే పరిష్కారం దొరకడం అంత సులభం కాదన్నారు. ఇదే తరహాలో దశల వారీగా సమావేశాలు నిర్వహిస్తే ఉద్యోగుల డిమాండ్లకు, సమస్యలకు చక్కని పరిష్కారం దొరకుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అందుకు తగ్గట్టుగా కార్మిక, పిఎఫ్ శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఉద్యోగులు సహకరించాలని ఆయన కోరారు. కార్మిక, పిఎఫ్ శాఖల అధికారులతో పాటు జూట్ మిల్లు యాజమాన్యం, ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రజలే నా దేవుళ్లు

ఉండి ఉంటే రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండేదన్నారు. కట్టుబట్టలతో పాలన ప్రారంభించినా మూడేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. సాంకేతికతను ఎంత అందిపుచ్చుకుంటున్నా తాను ఇప్పటికీ సెల్ ఫోన్ వాడనని చంద్రబాబు తెలిపారు. స్మార్ట్ ఫోన్ సాయంతో కదలకుండా ఎన్నో పనులు చక్కపెట్టుకోవచ్చని... కానీ తాను ఎంతో అవసరమైతే తప్ప స్మార్ట్‌ఫోన్ వాడనన్నారు. అది దగ్గర ఉంటే ఒత్తిడికి కారకంగా భావిస్తానన్నారు.

***వైఎస్సార్‌తో రాజకీయాలలో హుందాగా వ్యవహరించా***

హింసకు తన జీవితంలోనే చోటులేదని, స్టూడెంట్స్ పాలిటిక్స్ చేశాను కానీ విధ్వంసాలు చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన రాజకీయ ప్రస్థానం 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు మీకేమైనా సరదాలు ఉన్నాయా? అని అడిగిన ప్రశ్నకు చంద్రబాబు పై విధంగా సమాధానం ఇచ్చారు. తనకు సిగరెట్, మందు అలవాటు లేవని చెప్పారు. సామాజిక న్యాయం కోసమే పనిచేశానే కానీ, హత్యారాజకీయాలను తానెప్పుడూ ప్రోత్సహించలేదని చంద్రబాబు పేర్కొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి గురించి మాట్లాడుతూ.. రాజశేఖర్‌రెడ్డి నాతోనే తిరిగేవాడు. ఆయనతో రాజకీయ విభేదాలే తప్ప వ్యక్తిగత విభేదాలు లేవు. నేను ఎప్పుడూ హుందాగానే వ్యవహరించాను. కానీ అసెంబ్లీలో రాజశేఖర్‌రెడ్డి నాపై వ్యక్తిగత విమర్శలు చేశారు. రాజశేఖర్‌రెడ్డి గవర్నర్‌మెంట్ ల్యాండ్‌లో ఇల్లుకట్టి పర్మిషన్ అడిగాడు. అందుకే నేను పర్మిషన్ ఇవ్వలేదు. అంతే కాకుండా మార్కెట్ ధరప్రకారం కొనుగోలు చేయాలని చెప్పాను. అందుకే ఆయన నాపై కక్ష పెంచుకున్నాడు అని అన్నారు. కాగా తన పాలనలో కరువు ఏర్పడటం, ముందస్తు ఎన్నికలకు వెళ్లడం లాంటివి కొన్ని మైనస్‌లని చంద్రబాబు అన్నారు.

***శ్రీదేవికి మృతికి సంతాపం***

నటి శ్రీదేవి మృతికి సమన్వయ కమిటీ సంతాపం తెలిపింది. శ్రీదేవి మృతి బాధాకరమని.. మన రాష్ట్రంలో పుట్టిన ఆమె జాతీయస్థాయి సినిమా రంగంలో రాణించారన్నారు. ఆమె మృతి పట్ల రకరకాల వాదనలు వస్తుండటం బాధాకరమన్నారు. ఒక హీరోయిన్ ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకోవటం సాధారణ విషయం కాదన్నారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## సీఎం కేసీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. తాను సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదించానని, అంతా సవ్యంగానే ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. చింతించాల్సిన అవసరం లేదు.. ఆల్ ఇజ్ వెల్ అంటూ కేసీఆర్ కుమార్తె, నిజామాబాద్ ఎంపీ కవిత కూడా ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్ ఘన విజయం; బీజేపీ డీలా

స్థానాల్లో పాగా వేశారు. ఈ నెల 24న జరిగిన లుథియానా నగర పాలక ఎన్నికల్లో 59 శాతంపైగా పోలింగ్ నమోదైంది. పురుషులు 59.70 శాతం, మహిళలు 57.66 శాతం మంది ఓట్లు వేశారు. 4.17 శాతం థర్డ్ జెండర్ ఓటింగ్ నమోదైంది. మొత్తం 494 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన అమృత్‌సర్, జలంధర్, పాటియాల నగర పాలక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ముందంజలో నిలిచింది.

## ఇంత తతంగం జరుగుతుంటే కేంద్రమేం చేస్తోంది?

చేశారు. పీఎన్‌బీ స్కామ్ తప్పిదానికి ఆడిటర్లను కారణం చేస్తూ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఇటీవల వ్యాఖ్యానించడం తెలిసిందే. పంజాబ్ నేషనల్ బ్యాంకు పబ్లిక్ సెక్టార్ బ్యాంకు అనీ, సదరు బ్యాంకు బాధ్యతలు, నిర్వహణ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందనే విషయం అందరికీ తెలిసిన నిజమని సిన్హా అన్నారు. అలాంటి పీఎన్‌బీ ఓనర్లు (కేంద్రం) నాలుగేళ్లుగా ఏం చేస్తున్నారన్నదే అసలైన ప్రశ్న అని ఆయన నిలదీశారు. 'దోపిడీ ఎలా జరిగిందో నాకు చెప్పగలరా?' అని ప్రశ్నించారు. 'మీ దగ్గరేమైనా సమాధానాలున్నాయా సార్... కెప్టెన్ అనేవాడికి పొగడ్తలే కాదు, తెగడ్తలు కూడా వర్తిస్తాయి' అని మరో ట్వీట్‌లో మోదీ సర్కార్ వ్యవహార తీరు, సిద్ధాంతాలను శత్రుఘ్న సిన్హా ఎండగట్టారు.

## అప్పుడే రాజకీయ నాయకుల బయటపడుతుంది

### --హోంమంత్రి చినరాజప్ప

కాకినాడ : అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా అవినీతి నిరోధక శాఖ పరిధిలోకి తీసుకురావాలని ఏపీ హోంమంత్రి చినరాజప్ప అన్నారు అప్పుడే రాజకీయ అవినీతి బయటపడతుందన్నారు.

రాజమహేంద్రవరంలో నూతనంగా నిర్మించిన ఏసీబీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రతీ జిల్లాలోనూ ఏసీబీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు అధికారులు ధనార్జన కోసం కాకుండా సేవే లక్ష్యంగా పనిచయాలన్నారు.

## చంద్రబాబు 40 ఏళ్ళ రాజకీయ ప్రస్ధానాన్ని పురష్కరించుకొని సంబరాలు

అన్నవరం/తొండంగి.... తూ.గో.జిల్లా తొండంగి మండలం శృంగవృక్షము గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు40 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీ యడ్ల బేతాళుడు(రాజా)గారి అధ్యక్షతన మండలంలో కేక్ ను కట్ చేసి భారీఎత్తున కార్యకర్తలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరహరశెట్టి.సూర్య ప్రకాష్ మరియు పార్టీ సీనియర్ నాయకులు మాకినీడి రాంబాబు,గుండపునీడి సత్యం, కుర్రా నాగేశ్వరరావు,నామల సుభద్రరావు,గొల్లపల్లి అచ్చరావు,సర్పంచులు చొక్కా హరిబాబు,కోసూరి నాగేంద్ర, మొయ్యేటి తార కేశ్వరావు,ద్రాక్షరపు సత్తిబాబు, ఎంపీటీసీలు, మడదా చిట్టిబాబు, యన్నా.మురళీకృష్ణ,నాయకులు,చీకట్ల.చక్రరావు ,కామిరెడ్డి.సింహాద్రి, కార్యకర్తలు జ్యోతుల.కాశి,గాది.గిరి మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా

## పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు




ఆంధ్రుల ఆత్మ గౌరవ దీక్షలో మాట్లాడుతున్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు

విశాఖపట్నం : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కల్పించడంపైనే మొదటి సంతకం చేస్తుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. ఈ ద్రోణంరాజు మాట్లాడుతూ ఎన్నికల హామీలు తుంగలో తొక్కిన బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు నాలుగేళ్లుగా ప్రజలను మభ్యపెట్టారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు నరేంద్ర మోదీ ప్రత్యేక హో దా ఇస్తాం, ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం, ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తాం, హైకోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం తెలుగు ప్రజలపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఈ వ్యతిరేక విధానాలు, ఆంధ్రప్రజలకు మోసం చేస్తున్న సంఘటనలపై అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కోటి సంతకాల సేకరణ, సత్యాగ్రహాలు, పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదులు తదితర నిరసనలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2019లో అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదాపై తొలి సంతకం చేస్తామని గుంటూరు సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ ప్రకటించారని గుర్తు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని వీర కపట నాటకాలకు తెరపడే రోజు రానున్నదని అన్నారు. మొదటి నుంచి హోదా కోసం పోరాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని చెప్పారు.

కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, గుంటూరు భారతి, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు ఎం సత్యనారాయణరాజు, జగ్గుపల్లి అప్పలరాజు, ఐఎన్‌టీయూసీ నాయకుడు మంత్రి రాజశేఖర్, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంపర సత్తిబాబు, మూల వెంకటరావు, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, గాజువాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉరుకూటి అప్పలనాయుడు, లింగం శ్రీనివాస్, ముప్పిడి గౌరీప్రసాద్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, సునంద తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపు జరిగింది



విశాఖపట్నం : మంగళవారం భారతీయ జనతా పార్టీ నగర కార్యవర్గ సమావేశం షాదీ ఖానా కల్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి శాసన సభ సభ్యులు విష్ణు కుమార్ రాజు, శాసన మండలి సభ్యులు మాధవ్ అతిధులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు వీ నాగేంద్ర అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ బడ్జెట్‌లో ఏ రాష్ట్రానికి ఇవ్వనటువంటి కేటాయింపులు ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ లో పని చేసే ప్రతి కార్యకర్త నీతి నిజాయితీలతో పని చేస్తారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సుమారు మన రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయిల నిధులను రోడ్ల కొరకు కేటాయించడం జరిగింది అని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అని ఇందులో తెలుగు దేశం పార్టీ కూడా ఉంది అని తెలియచేసారు.

ఈ సందర్భంగా మీజ మాధవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మరియు విశాఖ పార్లమెంట్ సభ్యులు కె. హరి బాబు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన నిధుల గురించి పరిశ్రమల గురించి 27 పేజీల ప్రకటన విడుదల చేసారు. అమరావతి రాజధానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి, మరియు అమరావతిలో అంతర్గత రోడ్లు నిర్మించడం లో కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతో పూర్తి చేస్తున్నారు అని అన్నారు. భారతీయ జనతా పార్టీ 2014 ప్రభుత్వంకి వచ్చిన అనంతరం విశాఖపట్నం అభివృద్ధి అవ్వడం జరిగింది అని అనేక అంతర్జాతీయ సదస్సులు విశాఖపట్నంలో ఏర్పడడం జరిగింది అని అన్నారు. రైల్వే జోన్ విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కొరకు భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధి తో కృషి చేస్తుంది అని తెలియచేసారు.

ఈ సందర్భంగా నగర అధ్యక్షులు వీ నాగేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 ఎన్నికలలో మేనిఫెస్టో లో చెప్పినట్టు గా కేంద్ర ప్రభుత్వం అన్ని హామీలను నెరవేర్చడం జరిగింది. అందులో కేవలం 3 హామీలు మాత్రమే ఇంకా నెరవేర్చవల్సి ఉంది అని అన్నారు.

అవి ఏమనగా విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, దుగ్గరాజపట్నం ఓడరేవు మాత్రమే మిగిలి ఉన్నాయ్ అని అన్నారు.

మన దేశం లో ప్రత్యేక హోదా కలిగిన 11 రాష్ట్రాలకు 2700 కోట్లను మాత్రమే కేటాయించగా ప్రతి రాష్ట్రానికి కేవలం 250 కోట్లు లభిస్తుంది కానీ ఆంధ్ర రాష్ట్రానికి అంతకు మించి కేటాయింపులు చేయడం జరుగుతుంది అని తెలియచేసారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో కి వచ్చిన అనంతరం విశాఖపట్నం కి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని అన్నారు. అందులో భాగంగా విశాఖ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్ర యంగా మార్చడం జరిగింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు చలపతి రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి గారు, ట్ సుబ్బరామి రెడ్డి , జీ పృథ్వి రాజ్ ఖ రత్న కుమారి గారు ఖ రాజా కుమారి, నారాయణ రావు, పార్లమెంట్ కన్వీనర్ నాయుడు , నగర ప్రధాన కార్యదర్శి అప్పల కొండ యాదవ్ నగర వైస్ ప్రెసిడెంట్ దుర్గ రాజు, కేశవ కాంత్ కార్యదర్శి దీపికా తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షకు వెళ్తూ మృతి



పెందుర్తి : టెట్ పరీక్షకు వెలుతున్న ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలం, చిన్నయ్యపాలెం గ్రామం వద్ద జరిగింది. మాకవరపాలెం గ్రామానికి చెందిన ముంజెటి పోతూరాజు (34) టెట్ పరీక్ష రాసేందుకు పెందుర్తి ప్రాంతానికి తన స్నేహితుడుతో కలసి బైక్ పై వస్తున్నాడు. పోతురాజు ఈ వాహణం వెనుక కూర్చున్నాడు. వెనుక నుంచి వస్తున్నా వ్యాను ఈ బైకును డీ కోనడంతో పోతురాజు తలకు తీవ్ర రక్తస్రావం అయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ కేసును సబ్బవరం పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# సనపలని మర్యాదపూర్వకంగా కలసిన పంచకర్ల



మాధవధార : మాజి కార్పొరేటర్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సనపల సీతారామాంజనేయులను ఎలమంచిలి శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు మంగళవారం మాధవధారలో గల తమ నివాసంలో బేటి అయ్యారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 40 యేళ్ళ రాజకీయ ప్రస్తావం పూర్తయిన సందర్భంగా సాధించిన విజయాలపై చర్చించు కున్నారు. ప్రస్తుతం మారుతున్న సమికరణలపై చర్చికున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమంది రమణ, బండారు అప్పారావు, మూల అప్పారావు, పేడాడ మధు, పేడాడ లలితకుమారి, శన్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## 17న జర్నలిస్టుల ఉగాది సంబరాలు

### కనువిందు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

### ఉచితంగా పంచాంగాల పంపిణీ

### జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్యర్వంలో మార్చి 17న తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి. నారాయణ్ తెలిపారు. మంగళవారం సీతమ్మధార నార్ల వెంకటేశ్వరభవన్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ వైశాఖి జలఉద్యానవనంలో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం నిర్వహించడం జరుగుతుందన్నారు. తదుపరి హాజరైనవారందరికీ కూడా ఉచితంగా పంచాంగాలు పంపిణీ చేస్తామన్నారు. లక్కీడిప్‌తో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం విందు భోజనం కూడా ఏర్పాటుచేశామన్నారు. ప్రతి ఏటా సాంప్రదాయబద్ధంగా ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఈ ఉగాది వేడుకలను ఈ ఏడాది కూడా జయప్రదం చేయాలని వీరు కోరారు. నిరంతరం పనిఒత్తిడితో వుండే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉగాది వేడుకలకు హాజరు కావాలని శ్రీనుబాబు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎ.పి. బ్రాడ్‌కాస్టింగ్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి ఎ. సాంబశివరావు, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, ఉపాధ్యక్షులు ఎం.ఎన్. పాత్రుడు, బంటయ్య ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

### కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో

## ఘనంగా సుదర్శన హోమం



భీమునిపట్నం : స్థానిక కృష్ణా కోలని లో కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రోజు ఉదయం ఐదు గంటల నుండి సుప్రభాత సేవ,ప్రభాత ఆరాధన తొమ్మిది గంటలకు నిత్య విశేష సుదర్శన హోమం ఆలయ ప్రధాన అర్చకులు జి.వి.అప్పలాచార్యులు గణంగా నిర్వహించారు. ఈ హోమం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు కి తీర్ధ ప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమం లో అద్యక్షులు గాడు.అప్పలనాయుడు,కార్యదర్శి రేలంగి వెంకట అప్పలనర్సయు,కోశాధికారి ఆదిమూలం. నాగరాజు, సభ్యులు ముత్యాలరావు ,జి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవ వనరుల సక్రమ వినియోగంతోనే దేశాభివృద్ధి

## వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




విశాఖపట్నం : మానవ వనరుల సక్రమ వినియోగంతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో వర్సిటీ వాణిజ్య నిర్వహణ విభాగం, సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ సంయుక్తంగా నిర్వహించిన' హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంక్లూజివ్ గ్రోత్ ఆన్ 21స్ట్ సెంచరీ -కన్సర్న్ అండ్ చాలెంజెస్' అంశంపై సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నైతికత, విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఉద్యోగులు సైతం సంస్థమనదనే భావనతో పనిచేయడానికి సంసిద్ధులుగా ఉండాలన్నారు. సంస్థలు ఉద్యోగులకు తగిన ప్రోత్సాహం, ప్రేరణ అందిస్తూ ప్రోత్సహించాలన్నారు. భారతదేశానికి సంపదగా నిలుస్తున్న జనాభాను విలువైన మానవ వనరులుగా మార్పుచేసుకోవడం ఎంతో అవసరమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ సామర్థ్యాలను మదింపు చేయడం, మానవ శక్తి సామర్థ్యాలను గుర్తించి సక్రమంగా వినియోగించడం కీలకమన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో నైపుణ్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.

సింబయాసిస్ టెక్నాలజీస్ సిఈఓ ఓరుగంటి నరేష్ కుమార్ మాట్లాడుతూ జ్ఞానంతో పాటు నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను కలిగి ఉండలం వలన దేశం ప్రపంచ వాణిజ్య రంగాన్ని భవిష్యత్తులో శాసించగలదన్నారు.

విలువలు, అలవాట్లు వ్యవస్థ పనితీరుపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయన్నారు. నైపుణ్యాలు కలిగిన నిపుణుల కొరత మనల్ని ఎంతో వేధిస్తోందన్నారు. ఐఐఎం బెగళూరు ఆచార్యులు కె.రవి కుమార్ మాట్లాడుతూ సమ్మిళిత అభివృద్ధి సాధించాలంటే మానవులు తమ పూర్తిసామర్థ్యాలతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవస్తాగతంలో మార్పులు చేసుకుంటూ, తగిన ప్రోత్సాహం కల్పించే పరిస్థితులు ఏర్పాటు చేసుకుంటే సంస్థలు తమ నిర్ధారిత లక్ష్యాలను చేరుకోగలవన్నారు.

కార్యక్రమంలో ఆచార్య ఎన్.ఎల్ నరసింహారావు, సిఎస్ఎస్ఇఐపి డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బారావు, డిసిఎంఎస్ ఆచార్యులు జె.రవి తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సులో భాగంగా అతిధులను నిర్వాహకులు సత్కరించారు. సదస్సు ప్రత్యేక సంచికను వీసీ నాగేశ్వర రావు విడుదల చేశారు.

# వైయస్ఆర్‌యస్‌యు ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా కోసం పాదయాత్ర




విశాఖపట్నం : వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేస్తూ వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ వై.యస్.ఆర్. విగ్రహం నుండి సిరిపురం వరకు భారీ పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఈ పాదయాత్రను ఉద్దేశించి వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా సంజీవినీ అని, ప్రత్యేక హోదా వస్తే మాత్రమే రాయితీలతో కూడిన పరిశ్రమలు వస్తాయి. పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. నిరుద్యోగ సమస్య తీరుతుందని, కావున ప్రత్యేక హోదా కోసం వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు మార్చి 5న ఢిల్లీలో చేపట్టిన ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక హోదా కోసం ఏప్రిల్ 5న వై.యస్.ఆర్.సి.పి. ఎం.పి.లు రాజీనామాలు చేస్తామని ప్రకటించారు. వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారిని చూసి బుద్ధి తెచ్చుకొని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ కేంద్రమంత్రులు, ఎం.పి.లు, బి.జె.పి. ఎం.పి.లు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేదంటే భవిష్యత్‌లో కేంద్రమంత్రులను, ఎం.పి.లను అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు టి.సురేష్‌కుమార్, ఏ.యు. అధ్యక్షుడు రాజ్‌కమల్, యువజన విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, కళ్యాణ్, అభి, జి.నాని, సాయిక్రిష్ణ, సతీష్, జీవన్, గౌరీశంకర్, ప్రసాద్ రెడ్డి, ఉమా, చాణిక్య, గౌతమ్, నవీన్, క్రాంతి కిరణ్, కిరణ్, నిషేధ్, చిన్నబాబు, వెంకటేశ్వర్లు రెడ్డి, బాలాజీ, మణి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులో పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రైతుకు శుభారంభం

వ్యవసాయరంగంలో సంక్షోభాన్ని శాశ్వతంగా రూపుమాపే క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ శివారులో, కరీంనగర్‌లో నిర్వహించిన రైతు సదస్సులు కీలకమైనవి. ముఖ్యమంత్రి తలపెట్టిన విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రైతులను కార్యోన్ముఖులను చేసే దిశగా ఈ సదస్సులు శుభారంభంగా చెప్పవచ్చు. రాష్ట్రస్థాయిలో తీసుకునే విధాన నిర్ణయాలకు, క్షేత్రస్థాయి రైతులకు మధ్య వారధిగా ఉండే మండలస్థాయి సమన్వయ సమితి సభ్యులను లక్ష్యంగా చేసుకొని ఈ రెండు సభలను నిర్వహించారు. ముఖ్యమంత్రి ఈ రెండు వేదికలపై రైతులకు గత విధానాలకు భిన్నంగా కొత్త నిర్మాణాలను తనదైన సులభశైలిలో వివరించారు. పంటల ఎంపిక మొదలుకొని, మార్కెట్ అనుకూలంగా లేకపోతే స్వయంగా కొనడం వరకు రైతు సమన్వయ సమితులు నిర్వహించే కీలకపాత్రను వివరించారు. ఈ కమిటీలలో సగానికి పైగా బలహీనవర్గాలు, మహిళలు ఉండటం వల్ల విస్తృత భాగస్వామ్యం లభిస్తుంది. డెబ్బయి లక్షలమంది రైతులకు ఐదు లక్షల రూపాయల మేర ప్రమాద బీమా వర్తింపచేయ డం ద్వారా రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత పట్టింపుతో ఉన్నదో తెలుస్తున్నది. గ్రామ స్థాయి నుంచి రైతు సమన్వయ సమితుల నిర్మాణం వేగంగా పూర్తవుతున్నది. రైతు సమన్వయ సమితి పేరిట కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి బయట పడేయడం తక్షణ కర్తవ్యంగా ముఖ్యమంత్రి భావిస్తున్నారని దీన్నిబట్టి తెలుస్తున్నది. భారతీయ రైతుల సంప్రదాయ వ్యవసాయ విధానానికి, అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలోని అధునాత పద్ధతులకు మౌలిక తేడా ఉన్నది. ఈ తేడా యాంత్రీకరణకు మాత్రమే పరిమితమైం ది కాదు. రైతుల ఆలోచనా సరళి, జీవన శైలిలోనే ఉన్న వైవిధ్యమిది. మన దేశంలోని గ్రామాలలో రైతులు ఎకరం ఉన్నా సరే, అందులో ఏమి పండి నా, ఎంత పండినా, కలోగంజో తాగి బతుకుతం అనే ధోరణితో ఉంటారు. లాభనష్టాలతో లెక్కకట్టి ఆలోచించరు. వ్యవసాయం జీవన విధానమే తప్ప వ్యాపారం కాదు. కానీ అమెరికాలో అదొక లాభనష్టాలతో కూడిన వ్యాపారం. మన దేశంలో ఇటీవల చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భవిష్యత్తులో కూలీలు దొరుకడం కూడా కష్టం. పశువుల పెంపకం కన్నా, కొన్ని గంటలకు ట్రాక్టరును కిరాయికి తెచ్చుకొని పబ్బం గడుపుకోవడం మేలనేది ఇప్పటికే రైతులకు అర్థమైంది. అయినప్పటికీ శాస్త్రీ య విధానాలు, మార్కెట్ దృక్కోణం ఇంకా రైతులకు అలవడలేదు. ఇప్పటి వరకు వచ్చిన పాలకులు అధికారంలో ఉంటే రైతుల కోసం పాటుపడుతున్నట్టు, ప్రతిపక్షంలో ఉంటే వారి కోసం పోరాడుతున్నట్టు నాటకాలాడారు తప్ప, వ్యవసాయరంగాన్ని ఆధునిక పోకడలకు అనుగుణంగా తీర్చిదిద్దలేదు. తెలంగాణపై తీవ్ర వివక్ష అమలు చేసిన నేపథ్యంలో రైతుల పరిస్థితి మరింత దుర్భరమైంది. అన్నదాత మరణిస్తే, సానుభూతి వచనాలు పలికి, పరిహారం ఇవ్వాలంటూ హడావుడి చేయడానికే రాజకీయాలు పరిమితం అయ్యాయి. ఈ దుస్థితి నుంచి వ్యవసాయ రంగంలో సమూల మార్పులను చేపట్టి, రైతులను సంక్షోభం నుంచి బయట పడేయడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక పద్ధతి ప్రకారం చర్యలను చేపడుతున్నారు. కొత్త వ్యవసాయ వ్యవస్థను నెలకొల్పుతున్న తరుణంలో ప్రభుత్వానికి రెండు రకాల సవాళ్ళు ఎదురవుతున్నాయి. వీటిలో మొదటిది- వ్యవస్థాగతంగా మౌలిక మార్పులు తీసుకురావడం. రెండవది- రైతుల ఆలోచనా సరళి మార్చడం. ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా కొత్త వ్యవస్థ ను పాదుకొల్పడం పెద్ద సవాలు. కొత్త పంట వేయడానికి ముందు గుంటు కొట్టి చదును చేసి, నేలను సిద్ధం చేసినట్టు ప్రభుత్వం అట్టడుగు మార్పులను చేపట్టింది. మొన్నటి వరకు ఎంత భూమి ఎవరి పేరన ఉన్నదో తెలువకపోయేది. నేల స్వభావమేమిటో, మార్కెట్ అవసరాలేమిటో పండించే వారికి తెలువదు. వ్యవసాయ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండేవి. అందుకే ముఖ్యమంత్రి భూముల రికార్డుల ప్రక్షాళన మొదట చేపట్టారు.

వ్యవసాయాధికారుల నియామకాలు చేపట్టారు. రైతుల సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తున్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అందుతాయా అనే సమస్యను ఎప్పుడో అధిగమించారు. విద్యుత్తు ఇప్పటికే అందుతున్నది. నీటి ప్రాజెక్టుల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నది.

## పరవాడ పైడిమాంబ జాతర గోడపత్రిక ఆవిష్కరణ

### ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ ఎంపిటీసీలు



పరవాడ: ప్రతిఏడాదిమార్చిమెదటి వారంలో నిర్వహించే కోర్కెలుతీర్చేకల్పవల్లి,ప్రజలుఅరాద్యదేవతైనపైడి తల్లిమ్మ జాతరను ఈ ఏడాది కూడా మార్చినాలుగు, ఐదు, ఆరు తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహలు చేసినట్లు గ్రామసర్పంచ్ చుక్కరామునాయుడు తెలియపరిచారు. ఇందుకుసంబందించినగోడపత్రికనుమంగళవారముపంచాయితీకార్యాలయములోఎంపిటిసీసభ్యులుపైలశ్రీనువాసు రావు,సిరపురపుఅప్పలనాయుడుతోకలిసిఈగోడపత్రికను అవిష్కరించారు. ఈకార్యక్రమంలోమండల టిడిపిప్రదానకార్యదర్శిపైలరామచంద్రరావు,జన్మభూమికవిటిమెంబర్ రెడ్డిశ్రీనువాసురావు,మాజిఉపసర్పంచ్ పోతల అప్పలనాయుడు,గ్రామపెద్దలు పైలపోతి నాయుడు (పెద్దింటి), చల్లాకనకారావు, పైలహరేష్,రెడ్డిచిన్నా తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి టీడీపీ క్యాంపు కార్యాలయంలో వేడుకలు



భీమునిపట్నం : స్థానిక మంత్రి గంటా క్యాంపు కార్యాలయంలో సి.ఎం చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితం 40 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆనందంగా వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.ఎం చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితం 40సంవత్సరాల పూర్తిగా అయినందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. నేడు ప్రపంచ దేశాలు మన రాష్ట్రం వైపే మొగ్గు చూపుతున్నాయనీ,అందుకు కారణం మన చంద్రబాబేనని చెప్పు కోవడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన అయిన తరువాత కూడా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అది చంద్రబాబు పని తనానికి నిదర్శనమని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాడు సన్యాశి నాయుడు, నాయకులు అప్పికొండ అప్పలనాయుడు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగేశ్వర్రావు,గండిపోయిన పోలిరాజు, గిడుతూరి.శ్రీనివాసరావు,కొక్కిరి అప్పన్న, కనకల అప్పలనాయుడు,కోండ్రు శేఖర్ ,గూడపు.రాజు, సిరిగిడి సూర్యనారాయణ , మురళి తదితరులు పాల్గొన్నారు.

## టి.నగరప్పాలెం గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రం సందర్శన

భీమునిపట్నం : భీమిలి మండలం టి.నగరప్పాలెం గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రం ను సహయ సంచాలుకులు సి.హెచ్.సుబ్రహ్మణ్యం సందర్శించారు. మొక్క జొన్న పంట పై చంద్రన్న రైతు క్షేత్రం ప్లాటు ను 25 ఎకరాలలో టి.నగరప్పాలెం గ్రామం లో రబీ 2017-2018 కి గాను నిర్వహించ బడుతోందని ఈ కార్యక్రమం లో సహయ సంచాలుకులు సి.హెచ్.సుబ్రహ్మణ్యం మొక్క జొన్న పంట సాగు గురించి రైతులతో మాట్లాడుతూ మొక్క జొన్న పంట లో ఎరువులు యాజమాన్యం మరియు కాడం తొలుచు పురుగు నివారణ గురించి వివరించారు. భీమిలి వ్యవసాయ అధికారిని సి.హెచ్. సంధ్యా రత్నప్రభ రైతులకు మొక్కజొన్న పంటకి దుక్కి లేకుండా వేయుట వలన కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు.

అనంతరం చంద్రన్న రైతు క్షేత్రం రైతులకు వేప పిండిని నూరు శాతం రాయతీ పై గ్రామ సర్పంచ్ పి.రాము,ఎం.పి.టి.సి.పి.చిట్టిబాబు సహయ సంచాలకులు సి.హెచ్.సుబ్రహ్మణ్యంలు అందజేసారు. ఈ కార్యక్రమం లో భీమిలి ఎ.ఇ.ఓ ఆర్ .సింహాచలం ,ఎం.పి.జి.ఓ. సి,హెచ్.శ్రీనివాసు ,రైతులు పాల్గొన్నారు.

## బయ్యవరంలో జిల్లా స్థాయి ఎడ్లబండ్ల పోటీలు



అనకాపల్లి : కశింకోట మండలంలోని బయ్యవరం గ్రామంలో లో జిల్లా స్దాయి ఎడ్లబండ్ల పోటీలు మండల వైసిపి అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీనివాసారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవ నిర్వాహకులు ఈ ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ చేతులు మీదుగా నగదు బహుకరణ చేసారు. ముందుగా వైసీపీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పోటీలను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఎడ్లబండ్లను రైతులు దౌడు తీయించారు. పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి అభిమానులు భారీగా తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దంతులూరి శ్రీధర్‌రాజు, వియ్యపు భూలోకనాయుడు, కరక శేషు తదితరులు పాల్గొన్నారు.

### ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు

కొయ్యూరు : కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. మార్చి 20 వరకు దరఖాస్తు స్వీకరిస్తామన్నారు.. ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష జరుగుతుందని, వివరాలకు 9490957225, 9491541423 నంబర్లలో సంప్రదించవచ్చునన్నారు.

## కవి సమయం

### మోక్షమునకు సోపానం

సకల బంధ విముక్తియే మోక్షమునకు సోపానం
మనసును స్వాధీనమొనర్చుకొని
జ్ఞానాన్ని సారథిగా ఒనరించుకొని
సాగించిన జీవన సాఫల్య యాత్ర
దారిచూపును ముక్తికి
ఉన్నదంతయూ ఒక్కటే
తానే నేను, నేనే తానన్న
అద్వైత భావన ముక్తి రహస్యం
సర్వదా వివేకంతో మెలుగుతూ
మనసును ఆకర్షించే వస్తువు సముదాయం
సకల చరాచర జగత్తంతయూ అనిత్యమే
శాశ్వతమైనది సర్వేశ్వరుని నామం ధ్యానం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: త్రయోదశి ఉ.10.3; ఆశ్లేష రా.1.14; మ.వ.2.43ల 4.13.

బుధవారం 28-02-2018

a **మేషం** : బంధువులను కలుసుకుంటారు. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.తరచూ దైవ కార్యాల్లో పాల్గొంటారు. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు.

b **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

c **మిధునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

d **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.

e **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

f **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

g **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. పాత మిత్రుల కలయిక సంతోషం కలిగిస్తుంది. ఆలయాలను సందర్శి స్తారు.

h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

i **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.


j **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

k **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది.

L **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

## భక్తి వాఙ్మయంలో భజగోవిందం

సంకీర్తన



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడుతోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంన్ధౌ), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధపడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనందినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# సైన్స్ కాలేజ్ ఫ్యాకల్టీ క్రికెట్ పోటీలను ప్రారభించిన వీసీ



ఆంధ్రా యూనివర్సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ క్రికెట్ పోటీలను ఏయూ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు మంగళవారం గోల్డెన్ జూబ్లీ క్రీడా మైధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో ఈనెల 28 న జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించామని, అలాగే ఫ్యాకల్టికి కూడా క్రికెట్, బ్యాడ్మింటెన్ పోటీలు నిర్వహించామన్నారు. ఎంతో ఉత్సాహంగా వారం రోజులు పాటు ఈ పోటీలు కొనసాగాయన్నారు. మంగళవారం ఫ్టాకల్టీకి పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం క్రికెట్ కోద్ది సేపు ఆడి పోటీలలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ వి. ఉమామహేశ్వరరావు, ఏయూ కాలేజ్ ఆఫ్సైన్స్ అండ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ఆచార్య వినోధరావు, డీన్ ఎకడమిక్ ఆచార్య నిరంజన్, డైరెక్టర్ ఆఫ్అడ్మిసన్స్ ఆచార్య కె. రాజేంధ్రప్రసాద్, ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పల్లవి,డాక్టర్ లక్ష్మణరావు, వ్యాయామ విద్యా క్రికెట్ కోచ్ డాక్టర్ జి.ఎస్. వర్మ తది తరులు పాల్గోన్నారు.

# సమస్యలు పరిష్కారానికి ఆటో కార్మికుల ధర్నా




**తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం**

నర్సీపట్నం : విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెంచిన చలానాలు, పెనాల్టీలు వెంటనే తగ్గించాలన్నారు. పిట్నెస్ అపరాద రుసుము రోజుకు 50 రూపాయలు వసూలు చేయడం ఆపాల న్నారు. ఎన్ని రోజులు ఆలస్యం అయిన కర్నాటక రాష్ట్రంలో వలే గరిష్టంగా 100 రూపాయలకు మించి వసూలు చేయరాదన్నారు. చదువుతో నిమిత్తం లేకుండా ఆటో డ్రైవర్లకు లైసెన్స్ ఇచ్చే సందర్భంలో కంప్యూటర్ పరీక్షల నుంచి మినహాయించాలన్నారు. వారికి అధికారులు మౌలిక పరీక్ష నిర్వహించాలన్నారు. ఆటో డ్రైవర్కు లైసెన్స్ ఉండి బ్యాడ్జి లేదనే కారణంతో కేసులు రాయటాన్ని తక్షణమే ఆపాలన్నారు. అనంతరం తహసీల్దార్ వి.వి.రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రాజు కార్మికులు కె.నరసింగరావు, ఎస్.నాయుడు పాల్గోన్నారు.

# రాబోవు తరం కోసం రాజకీయ ప్రవేశం

## కేంద్ర మంత్రి అశోక్ పై ప్రశంసలు




విజయనగరం: రాజకీయాలకోసం...పదవుల కోసం అశోక్ గజపతిరాజు రాజకీయాలలోకి రాలేదని రాబోవుతరానికి నిజమైన ప్రజాస్వామ్య విలువలు..ఫలాలు అందించేందుకు వచ్చారని జిల్లాపరిషత్ చైర్పర్సన్ స్వాతీరాణి అన్నారు. మంగళవారం ఉదయం అశోక్బంగ్లాలో 40ఏళ్ళ రాజకీయ ప్రస్థావనలో..అశోక్గజపతిరాజు రాజకీయప్రవేశం పై వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్చేసి పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలిపారు. అశోక్గజపతిరాజు రాజకీయాల్లోకి వచ్చి నలభై ఏళ్ళు పూర్తి అయినా ఆనాటి ఉత్సాహం చురుకుదనం నేటికీ కన్పిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. శ్రీమతి స్వాతీరాణి మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సంక్షేమపధకాలు అమలు చేసి ఆదర్శవంతమైన నాయకులుగా కేంద్రంలో గుర్తింపుపొందారని తెలిపారు. వారి నుంచి స్ఫూర్తిని పొంది ఇంకా నాయకులు, కార్యకర్తలు జిల్లాను ముందుకు నడిపించాలని కోరారు. వారి ఆలోచనలు..కార్యాచరణ విభిన్నరీతిలో ఉంటాయని ఆమె కొనియాడారు. అశోక్ గజపతిరాజు కుమార్తె అధితిగజపతి మాట్లాడుతూ 1975లో ఆనాటి పరిస్థితులని అధ్యయనం చేసిన వారు ఎమర్జన్సీలో సామాన్యుల బతుకులపై కలత చచెంది ఆనాటి నాయకులు ఎం.ఎస్.అప్పారావు, జయప్రకాష్నారాయణలాంటి వారిని కలిసి వివిధ రాష్ట్రాలు, జిల్లాలు పయనించి వారి అభిప్రాయాలను రహస్యంగా కాగితాలపై రాసుకుని పంపిణీ చేసేవారని..రాజకీయం కంటే ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయ ప్రవేశం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, జిల్లా పార్టీ అధ్యక్షులు చిన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, జిల్లాగ్రంధాలయ సంస్థ అధ్యక్షులు బొద్దుల నర్శింగం,కర్రోతునరిసింగరావు తదితరులుపాల్గొన్నారు.

### హౌసింగ్ కోలనీని పరిశీలించిన జడ్పిటీసీ పైలా

పరవాడ :మండలంలోని తాణం గ్రామంలో నిర్మాణంలోఉన్న హౌసింగ్ కోలనీ ని పరవాడ జెడ్పీటీసీ సభ్యులు పైల జగన్నాధరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు నిర్మాణ పనులను త్వరతిగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంద్ది ఈఈ శ్రీనువాస్, డీఈ నాయుడు, ఎఈ రెడ్డి , వర్క్ ఇన్స్పెక్టర్ పైల రమణ తదితరులు పాల్గొన్నారు.

### రుధ్రభూమిలో శివుడి విగ్రహం ఏర్పాటు

రావికమతం :మేడివాడలోని రుద్రభూమిలో నిర్మించిన షెడ్డుపై శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.




దొండపర్తి 15, 31. 44వ వార్డులలో ప్రజా దర్బార్ కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని పరదేశమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు, 15వ వార్డు ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, పి.వి. రమణారావు, లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శంకరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 2న విశాఖలో ఆనంద హోలీ

#### ఎంజిఎం పార్కులో రెయిన్ డిస్కో

విశాఖపట్నం: యునిక్ ఈవెంట్స్, ఫినిక్స్ ఈవెంట్స్ సంయుక్త నిర్వహణలో మార్చి 2వతేదీన హోలీ సంబరాలు జరుగనున్నారు. నగరంలోని సాగర తీరాన ఎంజిఎం సెల్వీవరల్డ్ పార్కులో జరగనున్న ఈ హోలీ వేడుకల్లో భాగంగా రెయిన్డిస్కో, బాలీవుడ్ డీజే, అద్భుతమైన డాన్స్లతో ఈ హోలీ వేడుకలు చేపట్టనున్నట్లు ఈవెంట్ మేనేజర్లు షరీఫ్ఖాన్, కె.లక్ష్మణ్లు అన్నారు. విశాఖలో భారీస్థాయిలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్ పోస్టర్ను మంగళవారం డాబాగార్డెన్స్లోని వీజెఎఫ్ ప్రెస్క్లబ్లో ఆవిష్కరించారు. బాడీపార్కు జిమ్, సురక్ష ఆసుపత్రుల అధినేత బొడ్డేపల్లి రఘు, రేస్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ తదితరులు ఆవిష్కరించారు.




# మార్చి 1న అంతకాపల్లి శ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ అణుపు మహోత్సవం

## నేడు తోలేళ్ళ సంబరానికి ఏర్పాట్లు



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయితీ ఇలవేల్పు శ్రీ ముత్యాలమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవం ఎప్పుడొస్తుందా అని జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు నిరీక్షిస్తుంటారు. ఆ చల్లని తల్లి భక్తులు అడిగిన కోరికలు తీర్చే తల్లి సబ్బవరం మండలంలోని అంతకాపల్లి గ్రామ పంచాయితీ ఆరాధ్య దైవమైన శ్రీ ముత్యాలమ్మతల్లి జాతర ఈనెల 21 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఈ జాతర తొమ్మిది రోజులు జరుగునని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పంచాయితీ పెద్దలు మంగళవారం విలేకర్లకు తెలిపారు. సబ్బవరం మండలంలో అత్యంత పేరుగాంచిన నియమనిష్టలు కలిగిన అంతకాపల్లి ముత్యాలమ్మతల్లి జాతర తొమ్మిదిరోజులు పలు సాంసబ్కుతిక కార్యక్రమాలతో ప్రతి రోజు గటాలు ఉత్సవాలు గ్రామ పుర వీధిల్లో నిర్వహిస్తారు. ఈనెల 28వతేదీన బుధవారం తొలేళ్ళ ఉత్సవం, మార్చి 1న అణుపు మహోత్సవం జరుగునని తెలిపార. ఈ జాతరలో బుధవారం తోలేళ్ళ ఉత్సవం కీలకమైన ఘట్టం. ఘటాలతో, పూలరధాలతో, గుర్రాలు, ఏనుగులతో ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా అత్యంత వీనుల విందుగా సాగుతుంది. రాత్రి 11 గంటలకు బాణా సంచా కాల్పులు ప్రదర్శన హైలెట్గా నిలుస్తుందన్నారు. మార్చి 1న అణుపు మహోత్సవం సందర్భంగా అమ్మవారికి పువ్వులతో, విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేస్తారు. ఉదయం 5గంటలు నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. అంతకాపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ మిడతాడ మహలక్ష్మినాయుడు, యువసేన, ప్రజలు ఆధ్వర్యంలో రాత్రి 7 గంటలకు వైజాగ్ మెల్బార్న్ వారిచే డాన్స్బేబిడాన్స్ నిర్వహించబడును. ఈ జాతరకు వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గుడి వద్ద భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ, ఫిల్టర్ వాటర్, ప్రసాదాల వితరణ చేశామన్నారు. పోలీస్ బందోబస్తు కూడా నిర్వహించనున్నారు. కావున భక్తులందరూ అత్యధిక సంఖ్యలో ఈ జాతరకు వచ్చి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించమని కోరారు.

# దంతవైద్య నివారణకు ప్రత్యేక శిబిరం

## కెఎస్ఆర్ డిజిటల్ డెంటల్ ఆసుపత్రి



విశాఖపట్నంః దంతములు లేకుండా మనం ఆహారం తీసుకోలేం. ఆహారం తీసుకోవడం ద్వారానే శరీర పోషణ. కావున దంతములకు సమస్య వస్తే వెంటనే దంత వైద్యులను సంప్రదించాల్సిందిగా దంత వైద్యులు డాక్టర్ కెఎన్వి సుధాకర్ మరియు కె. అశ్రిత తెలియజేశారు. కెజిహెచ్ ఎదురుగా కెఎస్ఆర్ డిజిటల్ డెంటల్ ఆసుపత్రి విభాగంలో మార్చి 3వ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు దంత వైద్యులు తెలిపారు. అతి తక్కువ సమయంలో అతిత్వరగా జరిగే దంతచికిత్స చేయడం, అతి తక్కువ ఖర్చుతో చేయడం కూడా తమ ప్రత్యేకత అని తెలియజేశారు. కావున రోగులు ఈ వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకుని సత్వర నివారణ పొందగలరని వైద్యులు పేర్కొన్నారు.

# సదరన్ రుసుం.. డి.ఆర్.డి.ఏ.. వ్యయం

విజయనగరం: విభిన్నప్రతిభావంతులు అనే అందమైన పేరు పెట్టి వారి వైకల్యానికి సదరన్ధృవపత్రం ఇస్తామని..రాయితీలు కల్పిస్తామని నమ్మబలికి ఆ కాస్త రుసుము కూడా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ తన ఖాతాలో జమ వేసుకోవటం ఎందరినో కలచివేస్తుంది. పాపం అంగవైకల్యమని జాలిపడద్దు కాస్త సాయం చేయండని నినాదాలు ఇస్తారు. కానీ, రాష్ట కేంద్రప్రభుత్వాలు వారిని సానుభూతితో కాక సహకారంతో ఆదుకోండని చెబితే, వారి నుంచి మీ సేవ ద్వారా వసూలు చేసిన రుసుమును డి.ఆర్.డి.ఏ తమ శాఖకు ఖర్చుచేస్తూ ధృవపత్రాలు మాత్రం ఇంకా రాలేదని చ్పెటం విస్మయపరుస్తోంది. సుమారు జిల్లాలో 5 లక్షల రూపాయలు ఇప్పటికే ఆ ఖాతాలో ఖర్చు అయిందని తెలిసింది. అసలు వికలాంగులు, లేదా అంగవైకల్యం కలవారు, కాదంటే విభిన్నప్రతిభావంతులు అనే రకరకాల పేర్లతో పిలిచే వారికి కానీ, వయోవృద్దులకు కానీ ఏ ఖర్చు లేకుండా కాలయాపన చేయకుండా వారిని ఒక అంధుడు (80) గత అయిదేళ్ళుగా సదరన్ వచ్చినా ఏ పథకాలకు నోచుకోవటం లేదు. కారణం రేషన్కార్డు ఉంటుంది. కానీ వేలుముద్ర పడదు. గృహవసతి కల్పిస్తామని ఎన్నోసార్లు గృహనిర్మాణ సంస్థకు, పురపాలక సంఘానికి దరఖాస్తు చేసుకున్నాడు కానీ వారు దరఖాస్తు ఆధార్తో లింక్ కాలేదని తిరిగిపంపించారు. వేలు ముద్రలు అరిగిపోయి చాలామంది రేషన్ సరుకులకు దూరమౌతూనే వున్నారు. అయినా అధికారులు వారికి ప్రత&్యన్నమయ ఏర్పాట్లు చేయరు. వారి సమస్యనుసమస్యగా గుర్తించరు. నిరీక్షకు గురిచేయకుండా పనులు చేయాల్సిన అధికారులు వారి సహనానికి పరీక్షగా మారటం శోచనీయం. మీ సేవలో కొంతసేపు, సంబంధిత శాఖల్లోకొంతసేపు వారి ధృవపత్రాలకోసం తిరగాల్సిందే. ఇక సదరన్ వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఈ పడిగాపులు తప్పటం లేదు. ఇటీవల ఒకవృద్ధుడు వచ్చి తన ధృవపత్రాన్ని ఇవ్వమని చాలా రోజులైనా తనకు అందలేదని వాపోయాడు. డిఆర్డిఏ వారు పురపాక సంఘానికి వెళ్ళమని చెప్పారట. దాంతో అక్కడి వెళితే..ఎక్కడో పోయాయి. నీకివ్వగా అవి పోయాయని పోలీస్శాఖకు ఫిర్యాదు చేయమనిసలహా ఇచ్చారట. అసలు వయోవృద్ధులను, విభిన్న ప్రతిభావంతులను చూడగానే వారు వచ్చిన పనిని వెంటనే చేసి పంపించాలని న్యాయస్థానాలు కూడా చెబుతున్నాయి. కానీ, వారి పని అలావుంచి మీ సేవ ద్వారా రుసుం వసూలు చేసి కనీసం వారి ధృవపత్రాలు జారీ చేయకపోవటం వల్ల నిరుపేదలైన వారు నిలువనీడలేక..ఫించన్లు అందక, కనీసం ఆధార్కార్డులు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. వయోభారం ఎంత సహజమైందో అర్థంచేసుకోలేని అధికారుల అజ్ఞానానికి పాపం మా పిల్లలేకదా అని సర్ధుకుపోవటం వారికి అనివార్యమైంది.

# మార్చి 3న మండల సమావేశం

నాతవరం : మార్చి 3న నాతవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీనికి మండలంలోని ప్రజాప్రతినిధుల, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. పలు అభివృద్ధి పనులను సమీక్ష ఉంటుందన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏస వారిచే
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్లకు ఫుడ్ సప్లయ్ హోటల్లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్తో విందు భోజనం
72889 99970

### హౌసింగ్ గ్రౌండ్మేళా

రోలుగుంట : జెడ్పీటీసీ జి.లక్ష్మి ఆధ్వర్యంలో రోలుగుంట, శరభవరంలో హౌసింగ్ గ్రౌండ్మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎస్ఇ కె.దామోదర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి మార్చి 12 వరకు మహా శంకుస్థాపన పక్షోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రోలుగుంట గ్రామం, శరభవరంలోను కొన్ని ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. మండల మొత్తం 426 ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలోను, పిఎంఇవై పథకంలో 185 గృహాలు మంజూరయ్యాయన్నారు. ఇవన్నీ ప్రతీ పంచాయతీలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సుర్ల కృష్ణ పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM

Dispute.No.236 /2017

BETWEEN:

M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,
Narsipatnam Branch,Visakhapatnam ...Disputant

AND

Sri.P.Ganeswara Rao &Others ...Opponents

**OP2 :** Konta Kumari,W/o.Manmohan Chand, Hindu, Aged 32 years,R/o.D.No.0-07, Peda Gullelu (Village), Peda Bayalu (Mandal), Visakhapatnam (Dist)

**OP4:** Pasupuleti Naga Sakunthala, W/o.Chinnabbai, Hindu, Aged 40 years,R/o.D.No.-34, Near T.W.APR College, Gudem Colony,G.K.Veedhi (Mandal), Visakhapatnam (Dist).

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this public tion.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able toanswer all material questions relating to the above Dispute on **12-03-2018 at 10.30 A.M** indefault of your appereance on that day the Dispute will be heard and determined in yourabsence.

**Adjournment Date :12-03-2018**

**Sri.A.VENKATESWARA RAO,**
**& Sri.P.RATNA KUMARI,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనకాపల్లి వారి కోర్టులో
ఇ.పి 26/2004 ఇన్ ఒ.ఎస్ 508/2001

బిట్వీన్
ఎమ్.సునీత ...డిక్రీ హోల్డర్
మరియు
ఆళ్ళ నాగమణి ...జడ్జిమెంట్ డెటార్

**వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో డిక్రీ హోల్డర్ దావా బాకీ రాబట్టు నిమిత్తము ఖర్చులు మరియు వడ్డీతో సహా దాఖలు చేసియున్నారు. పై కోర్టు వారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని **తే.14-03-2018దిన ఉదయం 10-30** నిముషములకు పై కోర్టులో వేలం వేయుదురు. కావున ఆసక్తి గల ప్రజలు యావన్మంది సదరు వేలంలో పాల్గొని వేలం పాడుకోగలరు.

**షెడ్యూలు ఆస్థి**

విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి మండలం, డోర్ నెం.2-13-16రు ఆళ్ళ వారి వీధి, విజయరామరాజు పేట కోలనీ, ఆర్.సి.సి.స్లాబ్ గల ఇల్లు మరియు పెంకుటిల్లు అసెస్మెంటు నెం.1466, సుమారు 57 చ॥గ॥లు గల ఆస్థికి హద్దులు

తూర్పు : ఆళ్ళ నూక అప్పారావు గారి ఇల్లు
పడమర : రోడ్డు
దక్షిణం : ఎ.గంగా అప్పారావుగారి భార్య నాగమణి గారి ఇల్లు
ఉత్తరం : రోడ్డు

D.Hr Value : Rs 60,000/-
Ameen Value : Rs.3,00,000/-
Market Value : Rs.11,00,000/-

(By order of this Court)

**M.Sita Rama Raju**
**Advocate,**
**Dolphin Hotel,**
**Visakhapatnam**
**Cell No.7036345145**

## ఘనంగా నాగూరు మీరాసాహెబ్ గంధోత్సవం

యానాం : రాజీవ్ గాంధీ బీచ్‌లో నాగూర్ మీరా సాహెబ్ మందిరం వద్ద గంధోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాగూర్ మీరా సాహెబ్ (వలియ బాబా) ప్రార్థనా మందిరం ధర్మకర్త ఎంఎ సిరాజుద్దీన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కారేకల్‌కు 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న నాగూర్‌లో మీరా సాహెబ్ గంధోత్సవం ప్రతీ ఏటా నిర్వహిస్తారు. అదే రోజున యానాంలో కూడా గంధోత్సవాన్ని నిర్వహించి పతాకాన్ని ప్రతిష్టిస్తారు. ప్రతీ ఏడాది కొత్త జెండాను ప్రతిష్టించి, అనంతరం పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు అనునిత్యం నాగూర్ మీరా సాహెబ్‌ను స్మరించుకుంటూ వేటను కొనసాగిస్తారు. అదే నానుడీ నేటికీ కొనసాగిస్తుంటారు. ఈ సందర్భంగా మసీదు గురువు ఆలం నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీనిని పురస్కరించుకుని గురు, శుక్రవారాలలో ప్రార్థనా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## కిరణ్మయికి బెస్ట్ పోస్టర్ ప్రజెంటేషన్ అవార్డు




యానాం : జాతీయ సదస్సులో నూతన వ్యవసాయ పద్ధతులపై ఉత్తమ ప్రతిభ కనబర్చిన నల్లా ఆంథోని కిరణ్మయికి బెస్ట్ పోస్టర్ ప్రజెంటేషన్ అవార్డును తిరుపతి ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దామోదర్ నాయుడు ప్రదానం చేశారు. తిరుపతిలోని నిర్వహించిన జాతీయ సదస్సు ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సులో యానాంకు చెందిన నల్లా రెమీ శిష్యుల కుమార్తె నల్లా ఆంథోని కిరణ్మయి యుకెజి నుండి ఇంటర్ వరకు యానాం రీజెన్సీ పబ్లిక్ స్కూల్, జూనియర్ కళాశాలలో చదివి, కారేకల్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ అగ్రికల్చల్ మరియు రీసెర్చి కళాశాలలో బీఎస్‌సి., ఎంఎస్‌సి., అగ్రికల్చర్ కోర్సులలో విద్యనభ్యసించింది. ఈ ఏడాది ఎంఎస్‌సి అగ్రికల్చర్ చదివిన కిరణ్మయి నూతన వ్యవసాయ పద్ధతులు, వివిధ వరివంగడాలో పంట ఉత్పత్తి, తక్కువ నీటి వినియోగంలో వరి పెంపు అంశంపై చేసి ప్రసంగానికి జాతీయ సదస్సులో ఉన్న ప్రముఖులందరి నుంచి ప్రత్యేక ప్రశంసాపత్రం, అవార్డు లభించింది. కిరణ్మయి జాతీయ సదస్సులో కనబరిచిన ప్రతిభకు పలువురు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ అధికారుల్లో జవాబుదారితనం లోపించింది

**నిధుల వినియోగంలో కానరాని పారదర్శకత**

**మున్సిపల్ ఆస్తులు కబ్జాకు గురౌతున్నా చలనం లేదు**

**వాడిగా వేడిగా కౌన్సిల్ సమావేశం**



పిఠాపురం : మున్సిపాల్టీలో విధులు నిర్వాహించాల్సిన అధికారుల్లో జవాబుదారి తనం లోపించిందని 11వ వార్డు కౌన్సిలర్ నామా దొరబాబు దుయ్యబట్టారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఛైర్మన్ కరణం చిన్నారావు అధ్యక్షతన జరిగింది. నిధులు వినియోగంలో పారదర్శకత కనిపించడంలేదని, ఇష్టారీతిన ఖర్చుచేసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. నెలలో మొదటి, మూడవ ఆదివారం నిర్వహించే హ్యాపీ సండే కార్యక్రమానికి సుమారు రూ.25వేలు ఖర్చు చూపిస్తున్నారని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కుర్చీలు, టెంట్లు వినియోగించినందుకు రూ.25వేలు ఖర్చు మున్సిపాల్టీ చరిత్రలోనే ఇప్పటి వరకూ లేదని దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ వద్ద ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు ఏమైనా ఉంటే చూపించమని కమీషనర్‌ను ప్రశ్నించగా ఆయన మౌనం వహించాడు. మున్సిపాల్టీలో విధులు నిర్వహిస్తున్న అధికారులు పౌరుల సంక్షేమాన్ని విశ్మరిస్తున్నారని 24వ వార్డు కౌన్సిలర్ ఖండవల్లి లోవరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాల్టీ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని, ఆస్తుల పరిరక్షణలో అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్యాలయానికి సమీపంలోని కూరగాయల మార్కెట్‌లో స్థలం కబ్జాకు గురౌతుంటే అధికారులు తెలియనట్లు వ్యవహరించారని, తన వార్డులో ఉన్న పబ్లిక్ పార్కు కొందరు వ్యక్తులు ఆక్రమించి గుడిసెలు వేసుకున్నా ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం ప్రత్యక్షంగా కనబడుతుందని, దీనికి సమాధానం చెప్పాలని కోరగా అధికారులనుంచి స్పందన కరువైంది. ఇక మీదట ఇలా జరగడానికి వీలులేదని కౌన్సిలర్ లోవరాజు అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళి అయిన ఉప్పాడ సెంటర్‌లో గత 2 ఏళ్లుగా సులభ కాంప్లెక్స్ నిర్మించమని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చినా నేటి వరకూ స్పందన కరువైందని14వ వార్డు కౌన్సిలర్ శీరం అప్పారావు గట్టిగా నిలదీశారు. సమీప గ్రామాలనుంచి ప్రతిరోజూ వందలాది జనం పట్టణానికి విచ్చేస్తారని కాలకృత్యాలు తీర్చుకోనేందుకు మహిళల సౌకర్యం కోసం సులభకాంప్లెక్స్ నిర్మించమని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంలో అప్పారావుకు సంఘీభావంగా కౌన్సిలర్లు రెడ్డెం భాస్కరరావు, ఖండవ్లి లోవరాజు, కొరుప్రోలు శ్రీను, వేణుం సురేష్, పరాంకుశం వెంకటరమణ, అములదాసు రాంబాబు, తదితరులు ఈ విషయమై గట్టిగా పట్టుబట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో వెలగని లైట్లు బ్రాందీ షాపుల వద్ద పెద్దపెద్ద ఫ్లడ్‌లైట్లు వెలుగుతున్నాయని ఇదేనా ప్రజలకిచ్చే సౌకర్యం అంటూ 26వ వార్డు కౌన్సిలర్ వేణుం సురేష్ నిలదీశారు. మున్సిపాల్టీకి ఆదాయం తెచ్చే మున్సిపల్ కళ్యాణ మండపం వద్ద చిన్న బల్బువేశారని విమర్శించారు. తమ తమ వార్డుల్లో వీధిలైట్లు వెలగటంలేదని పలువురు మహిళా కౌన్సిలర్లు ప్రస్తావించగా మున్సిపల్ డిఈ ప్రభాకర్ సమాధానమిస్తూ పట్టణంలో సుమారు 95శాతం వీధిలైట్లు వెలుగుతున్నాయన్నారు. దీనిపై నామా దొరబాబుతో సహా పలువురు కౌన్సిలర్లు డిఈ వైఖరిని తప్పుబట్టారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పిల్లి చిన్నా, మున్సిపల్ కమీషనర్ ఎమ్.రామ్మోహనరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మునిసిపల్ బడ్జెట్ ఆమోదం

పెద్దాపురం : పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం కౌన్సిల్ హాలులో జరిగింది. మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 2018-19 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, ఆమోదించడం జరిగింది. అజెండాలో గల 51 అంశాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జీరో అవర్‌లో కౌన్సిలర్లు పట్టణ ప్రజా సమస్యలను చైర్మన్, అధికారుల దృష్టికి తేవడం జరిగింది. ఈ మిగులు బడ్జెట్ ప్రకారం కౌన్సిలర్లు అభినందించారు.

దీనితోపాటు పట్టణంలోగల పలు వార్డులలో కమ్మని టీ హాల్స్ నిర్మాణానికి 64 లక్షలు ఉపముఖ్యమంత్రి చినరాజప్ప మంజూరు చేసినందుకు కౌన్సిల్ సమావేశంలో ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సభ్యులు అడిగిన అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి చైర్మన్ రాజా సూరిబాబు రాజు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కురుపూరి రాజు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి విశేష స్పందన

పెద్దాపురం : పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణికి 22 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ విశ్వేశ్వరరావు తెలిపారు. ఇందులో పాస్‌పుస్తకాల కొరకు, పింఛన్ల కొరకు, భూ సర్వేల కొరకు, ప్రభుత్వ ఇండ్ల కొరకు, లేఅవుట్ల కొరకు, డి-పట్టాలు రద్దు కోరుతూ, భూ ఆక్రమణలు నిలుపుదల కోరుతూ విన్నపాలు, అక్రమ గ్రావెల్ తవ్వకాల నిలుపుదల కొరకు, తదితర విజ్ఞప్తులతో అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరహాలమ్మ, ఎంపిడిఓ వసంత మాధవి, అధికారులు పాల్గొన్నారు.

## కిరణ్ కంటి ఆసుపత్రికి సోలార్ వెలుగులు

**ఎస్పీ విశాల్ గున్ని**



కాకినాడ రూరల్ : నిరంతరం విద్యుత్ కోతలేని పద్దతిలో విద్యుత్ వెలుగులు అందించే విధానం సోలార్ విధానమని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని అన్నారు.మంగళవారం తూర్పుగోదావరి జిల్లాకే తమానికంగా నిలచిన కాకినాడ రూరల్ మండలం పెనుమర్తిలో గల శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంటును ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొమ్ము వృధా కాకుండా తరతరాలు నిలిచే సోలార్ విద్యుత్ విధానంలో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సోలార్ విద్యుత్‌ను సరఫరా చేయగల సుమారు49 కిలోవాట్ల విద్యుత్‌ను సమారు రూ.30లక్షలతో ఈ సిస్టంను ఆసుపత్రిపై ఏర్పాటుచేసిన కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వాహకుడు,సంకురాత్రి ఫౌడేషన్ వ్యవస్థాపకులు డా.చంద్రవేఖర్‌ను ఈసందర్భగా అభినందించారు.అంధత్వ నివారణతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను కిరణ్ ఆసుపత్రి చేపట్టి ప్రజలకు పరిరక్షణ కార్యక్రమాలను కిరణ్ ఆసుపత్రి చేపట్టి ప్రజలకు వైద్య,సామాజిక సేవలను అందిస్తూ ముందకు సాగుతుందన్నారు. ఆసుపత్రి నిర్వాహకుడు సంకురాత్రి ఫౌండేషన్ నిర్వాహకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈవిధానం వల్ల నెలకు 6వేల యూనిట్లు విద్యుత్‌ను ఉత్పత్తి జరుగుతుందన్నారు. సుమారు 7లక్షలు ఆదా అవుతుందన్నారు. అనంతరం ఎస్పీ విశాల్ గన్నిని మర్యాద పూర్వకంగా దుశ్శాలువాలతో చంద్రశేఖర్ సన్మానించారు .ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా.అవినాష్‌మహేంద్రకర్, డా.మధు, సిఎస్‌ఆర్ హెడ్ డా.రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎన్నటికీ మరవలేనివి: బిఎస్.రాధమ్మ



అమలాపురం : ఉప్పలగుప్తం మండలం వాసాలతిప్ప ఎంపియుపి స్కూల్‌లో మంగళవారం ఉదయం స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంతు వరప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి బిఎస్.రాధమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆజాద్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆజాద్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమస్థానం కర్రి శ్రావణి(9వ తరగతి), ద్వితీయ స్థానం కె.జయదుర్గ(9వ తరగతి), తృతీయ స్థానం పినిపోతు సత్యశ్రావణి (8వ తరగతి)లకు రాధమ్మ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ సత్తిరాజు, పాఠశాల కమిటి చైర్మన్ కె.వెంకటేశ్వరరావు, రచ్చ గంగరాజు, ప్రధానోపాధ్యాయులు బొంతు వరప్రసాద్, మూర్తి, బాలాజీ, సౌభాగ్యవతి, ఇందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అవిశ్రాంత శ్రామికుడు

**నగర తెలుగు యువత కార్యదర్శి సనపల వరప్రసాద్**



సాయిబాబా అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సనపల వరప్రసాద్

మాధవధార : అవిశ్రాంత శ్రామికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని నగర తెలుగు యువత కార్యదర్శి సనపల వరప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు 40 యేళ్ళ రాజకీయం ఎంతో విజయంగా గడిచిందని అన్నారు. ఈ సందర్భంగా మురళీనగర్‌లో గల షిరిడిసాయిబాబా ఆలయంలో రానున్న రోజుల్లో రాజకీయ జీవితం విజయవంతం కావా లని అకాంక్షింస్తు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పేద ప్రజలు అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ అభివృద్ధితో పాటు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత చంద్రబాబునాయుడుదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వైవి.సత్యనారాయణ, ఎన్.ఉదంతరావు, పిడికెవి.ప్రసాద్‌రావు, దవళ అమర్, పెంటకోట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య పీజీ కళాశాలలో ఘనంగా శిఖర్ - 2018




కాకినాడ : స్థానిక ఆదిత్య పీజి కళాశాల మేనేజ్‌మెంట్ విభాగంలో అధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే శిఖర్ - 2018 రాష్ట్రస్థాయి సదస్సు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య పీజి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్‌లో గల మేనేజ్‌మెంట్ కోర్సు నిర్వహిస్తున్న 33 కళాశాలల నుండి 300 మంది యం.బి.ఏ మరియు పీ.జి.డి.ఏమ్ విద్యార్థిని విద్యార్థులు హాజరయినారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన ప్రార్థన గీతంతో ప్రారంభమయిన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి శ్రీ యన్.కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ కోర్సు విద్యను అభ్యసించిన విద్యార్థులు బయట మార్కెట్‌లో గల వ్యాపార సంబంధిత సమస్యలను సరిదిద్దుటలో విఫలం అవుతున్నారని దీనికి కారణం వారికి అన్ని విషయాలు తెలుసును అనే భావంలో ఉండటం వలన సమస్యలను పరిష్కార మార్గములు చూచించడంలో విజయం సాధించలేకపోతున్నారు. అందువలన ఎప్పటికీ విద్యార్థులు విద్యార్థి దశలోనే అన్ని నేర్చుకోవాలనే దృక్పథంతో మంచి విషయాలు, పరిజ్ఞానాన్ని పెంపొందిచుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆదిత్య పీజి కళాశాల డా॥ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ హెచ్:.ఆర్ మార్కెట్‌లో ఫైనాన్స్ మరియు జనరల్ విభాగాల్లో 12 కార్యక్రమాలు జరిగాయని తెలియజేస్తూ కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులు అందరిని ఆదిత్య పీజి మరియు డిగ్రీ కళాశాలల సమన్వయకర్త బహుమతులు అందజేస్తూ అభినందలను తెలియజేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ విభాగ అధిపతులు శ్రీ సత్య, బలరామ్, మనోజ్, శ్రీనివాస్ మరియు తరితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో 'మానికిరెడ్డి'కి ఘన సన్మానం...



కాకినాడ : ప్రముఖ సామాజికవేత్త, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం జాతీయ సేవా సంస్థ సభ్యులు మానికిరెడ్డి సత్యనారాయణకు తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సఖినేటిపల్లి మండలం ఉయ్యూరివారి మెరకలో కళా, నాటక, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభావంతులైన కళాకారులకు, సామాజికవేత్తలకు కళా పురస్కారాలను అందించారు. దీనిలో భాగంగా మానికిరెడ్డిని తెలుగు రక్షణ వేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు,ముఖ్యఅతిథులుగా వేదిక జాతీయ అధ్యక్షులు హరికృష్ణ, ప్రముఖ రచయిత్రి బోయి హైమవతి, తదితరులు పాల్గొన్నారు.

## కారు దొంగిలించిన కేసులో ముద్దాయి అరెస్టు చేసిన పోలీసులు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో ఇ నెల 2వ తేదీ ఉదయం 11గంటల సమయములో సామర్లకోట హుస్సేన్ పురంకు చెందిన శిరీష ఆమె భర్తతో అన్నవరం దేవస్థానంలో వ్రతము చేయించుకొని అనంతరం బంధువులు యొక్క ఎపీ 05 డిబి 1567 నంబరు గల రెనాల్ట్ పల్స్ కారులో దేవస్థానం దిగువన ఎస్బిఐ ఎటిఎమ్ ఎదురుగా కారును ఆపి శిరీష భర్త మహేష్ వాటర్ బాటిల్ కొని తెచ్చుకోవడానికి షాపు వద్దకు వెళ్ళగా శిరీష కారులోపల కుర్చోని ఉండడమ చూసిన ముద్దాయి చాకచక్యముగా డ్రైవర్ సీట్లో చొరబడి కారును పోనిచ్చాడని భార్య భయంతో కేకలు వేయగా చుట్టు ప్రక్కల వారు కారును వెంబడించడంతో ముద్దాయి భయంతో రెండు కిలోమీటర్ల దాటిన తరువాత కారును ఆపి శిరీష ధరించిన బంగారు వస్తువులను,3,500 రూపాయల నగదు,సెల్ ఫోన్ ను మ బలవంతముగా లాగడానికి ప్రమత్నించి బెండపూడి గ్రామ సమీపంలో హైవే ప్రక్కన నెమ్మదిగా స్లో చేయగా శిరీష బలవంతముగా అతని నుండి విడిపించుకొని పోగా ముద్దాయి వేగముగా కారును కత్తిపూడి వైపు నడుపుకొని పరారైనట్లు శిరీష ఇచ్చిన రిపోర్ట్ పై అన్నవరం పోలీసు స్టేషన్ లో సిఆర్ నెం.34/2018 యు/ఎస్ 3921పిసి గా కేసు నమోదు చేయగా ప్రత్తిపాడు సిఐ అద్దంకి.శ్రీనివాస్ గారు ఈ కెసును దర్యాప్తు చెసి సోమవారము ఉదయం అనగా 27-2-2018న ఉదయం సామర్లకోటలో కారు దొంగిలించిన చెల్లురి.దుర్గాప్రసాద్ తండ్రి సత్యనారాయణ డైరీఫాం సెంటర్ రాజీవ్ గృహకల్పన అపార్ట్మెంట్ కాకినాడ అను అతనిని అరెస్టు చేసి అతని వద్ద నుండి శిరీష కారును మరియు రూ.500 లు రికవరీ చేసి సోమవారం రిమాండ్ రిపోర్ట్ తో ముద్దాయిని ప్రత్తిపాడు జెఎఫ్ సియమ్ కోర్టులో హజరుపరిచారు.

# చిత్రభాను

## తొలిప్రేమ వసూళ్లు.. ఆ నలుగురు హీరోల సరసన వరుణ్ తేజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన తొలిప్రేమ చిత్రం ఓవర్సీస్‌లో మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరింది. ఫిబ్రవరి 10న విడుదలయిన తొలిప్రేమ రొమాంటిక్ లవ్ స్టోరీగా హిట్ టాక్ సొంతం చేసుకుంది. శుక్రవారం ఈ మూవీ అమెరిక్లో మిలియన్ డాలర్ల మార్క్‌ను అందుకుంది. వరుణ్ గత చిత్రం ఫిదా కూడా అమెరికా బాక్సాఫీస్ వద్ద 10 లక్షల డాలర్లకు పైగా కలెక్షన్లు సొంతం చేసుకుంది. దీంతో వరుసగా వరుణ్ రెండు సినిమాలు మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరినట్లయ్యింది.

ఇప్పటి వరకూ మహేశ్ బాబు, పవన్ కల్యాణ్, నాని, జూనియర్ ఎన్టీఆర్ లాంటి హీరోల సినిమాలు మాత్రమే వరుసగా మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరాయి. తాజాగా తొలి ప్రేమ విజయంతో వరుణ్ తేజ్ కూడా వీరి సరసన చేరాడు. సినిమాల ఎంపికలో వైవిధ్యం కనబరుస్తోన్న వరుణ్ తేజ్.. మెగా ఫ్యామిలీలో పవన్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి హీరోగా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. తక్కువ సినిమాలతోనే ఈ ఫీట్ సాధించిన తొలి తెలుగు హీరో వరుణ్ తేజ్ కావడం విశేషం.

## కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో..



ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నట్లు ఇటీవలే అధికారికంగా ప్రకటించారు రజనీకాంత్. దాంతో ఆయన సినిమాలకు దూరమవుతారని ప్రచారం జరిగింది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 2.ఓ, పా రంజిత్ చేస్తున్న కాలా సినిమాలే ఆయన చివరి చిత్రాలు అవుతాయని అనుమానాలు తలెత్తాయి. అయితే ఈ పుకార్లకు పుల్‌స్టాప్ పెడుతూ రజనీకాంత్ కొత్త సినిమాకు అంగీకారం తెలిపారు. పిజ్జా, జిగర్‌తండ, ఇరైవి చిత్రాలతో ప్రతిభను చాటుకున్న కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో రజనీకాంత్ ఓ సినిమా చేయబోతున్నారు. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కథ, మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. రజనీకాంత్ నటిస్తున్న కాలా చిత్రం ఏప్రిల్ 27న ప్రేక్షకుల ముందుకురానున్నది. ధనుష్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## ఎన్టీఆర్ హీరోయిన్స్ ఫిక్స్



ఎన్టీఆర్ సినిమాకు సంబంధించి ఒక్కో టెక్నీషియన్‌ను ఫైనల్ చేసేస్తోన్న త్రివిక్రమ్ టీమ్. తాజాగా హీరోయిన్స్ విషయంలోనూ ఓ క్లారిటీకి వచ్చేశారట. ఇద్దరు హీరోయిన్స్‌ను ఫైనలైజ్ చేశాడట..?

ఎన్టీఆర్-త్రివిక్రమ్.. ఈ ఇద్దరి కాంబినేషన్ సినిమా కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. డిసెంబర్‌లో పూజతో ప్రారంభమైన ఈ సినిమా మార్చి చివరివారంలో సెట్స్‌కు వెళ్లేందుకు సమాయత్తమవుతోంది. ఎన్టీఆర్ సరసన ఈ మూవీలో ఇద్దరు కథానాయికలు నటించనుండగా ఇప్పటికే పూజాహెగ్డేను ఓ హీరోయిన్‌గా ఫిక్స్ చేశారు. ఇక రెండో హీరోయిన్‌గా పలువురిని పరిశీలించిన మీదట బాలీవుడ్ భామను ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది.

బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్‌ను ఎన్టీఆర్ సరసన మరో కథానాయికగా ఎంపిక చేశారు. 'ఆషికి-2', 'ఏక్ విలన్' వంటి బాలీవుడ్ చిత్రాలతో మెప్పించిన శ్రద్ధాకపూర్, ప్రభాస్‌కు జంటగా 'సాహో'తో టాలీవుడ్‌కు వస్తోంది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే తెలుగులో మరో స్టార్ హీరో సరసన ఛాన్స్ అందుకోవడం విశేషం. నిజానికి పూజాహెగ్డే, శ్రద్ధకపూర్‌లో ఒకరిని మెయిన్ లీడ్‌గా తీసుకోబోతున్నారనే ప్రచారం జరిగింది.

ఇప్పుడు ఈ ఇద్దరినీ తీసుకోవడంతో వీరిలో ఎవరు మెయిన్ హీరోయిన్ ఎవరు సెకండ్ హీరోయిన్ అనేది క్వశ్చన్ మార్క్‌గా మారింది. మరి ఈ ఇద్దరిలో త్రివిక్రమ్ ప్రయారిటీ ఎవరికి ఎక్కువ ఇస్తాడో చూడాలి..!

## దీపిక రహస్యం బయటపడినట్లేనా..?



బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా చక్రం తిప్పుతున్న ఆ భామ.. అప్పట్లో ఒక హీరోతో ప్రేమాయణం నడిపి ఆ తర్వాత బ్రేక్‌అప్ చెప్పేసింది. అయితే అందుకు సాక్ష్యంగా మిగిలి ఉన్న ఒకే ఒక జ్ఞాపకాన్ని కూడా అమ్మడు ఇటీవలే చెరిపేసుకుందని టాక్స్ వినిపిస్తున్నాయి.. ఇంతకీ ఎవరా బ్యూటీ..?

సెలబ్రిటీస్ తమ ప్రేమ వ్యవహారాల్ని ఎంత గుట్టుగా ఉంచుకోవాలనుకున్నా.. ఎప్పుడో ఒకప్పుడు రట్టు కావల్సిందే. ఎంతదాచినా అది బహిరంగ రహస్యం అయిపోతుంది. అలాంటి రహస్యాల్లో దీపికా పదుకొణే, రణబీర్ కపూర్ లవ్‌ఎఫైర్ ఒకటి. బాలీవుడ్‌లో చాలా కాలం వీరి ప్రేమాయణం సాగింది. వీరిద్దరూ పీకల్లోతు ప్రేమలో మునిగితేలుతూ చెట్టపట్టాలేసుకొని తిరిగిన సంగతి అందరికీ తెలిసిందే. మరి ఏం జరిగిందో కానీ, కొంతకాలానికి వీరి బంధం బ్రేక్‌అప్ అయిపోయింది.

అందాల దీపిక, హ్యాండ్సమ్ బాయ్ రణబీర్ కపూర్‌తో సాగించిన ప్రేమ కలాపాలకు సాక్ష్యంగా ఆమె తన మెడమీద ఆర్.కె అని ఒక టాటూ కూడా పొడిపించుకుంది. అప్పట్లో ఆమె తన ఘాటు ప్రేమకు గుర్తుగా ఈ టాటూని వేయించుకుందని సెటైర్స్ కూడా వేసేవారు బీటౌన్ జనం. అయితే దీపికా, రణబీర్ కపూర్ నుంచి విడిపోయిన తర్వాత కూడా కొన్నాళ్ళ పాటు ఈ టాటూ జనానికి దర్శనమిచ్చింది. రణబీర్‌తో బ్రేకప్ అయిన తర్వాత కూడా ఆమె దాన్ని తొలగించుకునే ప్రయత్నం చేయలేదు. ఆ అవసరం లేదని కూడా ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది. కానీ ఇన్నాళ్ళకు ఇప్పుడు దీపిక ఆ టాటూని తొలగించుకొనే ప్రయత్నంలో ఉందని తెలుస్తోంది.

రీసెంట్‌గా దీపికా పదుకొణే ముంబై ఎయిర్ పోర్టులో కనిపించింది. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ తీసిన చిత్రాలలో ఆమె మెడ భాగంపై ఓ పెద్ద బ్యాండేజ్ కనిపించింది. ఇదే ప్రదేశంలో ఉన్న ఆర్.కె. అనే టాటూని తొలగించుకోవడంలో భాగంగానే ఇలా బ్యాండేజ్ వేసుకోవాల్సి వచ్చిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అయితే అమ్మడు హైద్రాబాద్‌కు వచ్చే సమయంలో ఈ ఫోటోలు తీయగా.. వేరే చిన్న పాటి స్కిన్ ఎలర్జీ కారణంగానే టాటూ వేసుకుందనే టాక్ కూడా వినిపిస్తోంది. మరి దీపిక ఈ వ్యవహారాన్ని ఎలా కవర్ చేస్తుందో చూడాలి.

## మార్చి 2 నుంచి థియేటర్లు బంద్!

*డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ వసూలు చేస్తున్న అధిక ధరలపై కొంతకాలంగా దక్షిణాది చిత్ర వర్గాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై దక్షిణాది రాష్ట్రాల సినీ నిర్మాతలు, పంపిణీదారుల జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం బెంగళూరులోని ఫిలిం ఛాంబర్‌లో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమైంది. ఇందులో వర్చువల్ ప్రింట్ ఛార్జీలను తగ్గించడంతో పాటు నిర్మాతలు కోరిన ఇతర డిమాండ్స్‌ను డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ ప్రతినిధులు అంగీకరించలేదు. దాంతో మార్చి 2 నుంచి దక్షిణాదిలో సినిమాల ప్రదర్శనను నిలిపివేయాలని నిర్మాతలు, పంపిణీదారుల జేఏసీ నిర్ణయించింది. సురేష్‌బాబు అధ్యక్షతన 45 మంది సభ్యులతో ఏర్పాటైన జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధానంగా వర్చువల్ ప్రింట్ ఫీజులను తగ్గించాలని లేదా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సినిమా ప్రారంభంతో పాటు విరామ సమయంలో వస్తున్న వాణిజ్య ప్రకటనలను ఎనిమిది నిమిషాలకు పరిమితం చేయాలని పేర్కొన్నది. రెండు కొత్త సినిమాల ట్రైలర్లను ప్రతి సినిమాతో ఉచితంగా ప్రదర్శించాలని సర్వీస్ ప్రొవైడర్స్‌ను డిమాండ్ చేసింది. అయితే జేఏసీ డిమాండ్లను డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ అంగీకరించకపోవడంతో వారి మధ్య చర్చలు విఫలమయ్యాయి. దాంతో మార్చి 2 నుంచి థియేటర్లను బంద్ చేయాలని నిర్మాతలు నిర్ణయించారు.*

## నాగశౌర్యకు బహుమతిగా రూ.కోటి కారు



యువ కథానాయకుడు నాగశౌర్య ఛలో సినిమాతో ఇటీవల మంచి హిట్ అందుకున్నారు. ఈ సినిమా విజయాన్ని పురస్కరించుకుని ఆయన తల్లి, నిర్మాత ఉషా ముల్పూరి ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారట. పోర్షే 718 కేమెన్ లగ్జరీ కారును ఆమె కుమారుడికి కొనిచ్చినట్లు తెలుస్తోంది. దీని విలువ రూ.1.25 కోట్ల కంటే ఎక్కువ ఉంటుందట. ఈ సందర్భంగా నాగశౌర్య కుటుంబం ఇంటి ముందు కారుతో దిగిన ఫొటో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోంది.

ఛలో సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. రష్మిక మందాన కథానాయిక. మహతి స్వర సాగర్ బాణీలు అందించారు. ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి నిర్మాతగా వ్యవహరించారు. ప్రేమ కథాంశంతో వినోదాత్మ కంగా ఈ సినిమాను రూపొందించారు. నాగశౌర్య హీరోగా నటించిన కణం సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సాయిపల్లవి కథానాయిక. ప్రముఖ తమిళ దర్శకుడు ఎ.ఎల్. విజయ్ సినిమాను తెరకెక్కించారు. మార్చి 9న సినిమా విడుదల కాబోతోంది.


చదవండి... చదివించండి..
విజయభాను




**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
**SHOBHAN TAILORS**
Ramakrishna Nagar, VSP-16
Master : D.A., Rao
Cell : 99856 71537

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
**విక్రమ్ టైలర్స్**
Ladies & Gents
పాత పోస్టాఫీస్ రోడ్డు, అక్కయ్యపాలెం, Main Road
Master : VIKRAM
Ct : 90002 48876

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
Gowri Sankar
VIJAYAWADA'S yax TAILORS
Up Stairs, Opp. Waltair Bus Stop, Near Jagadamba Jn., VSP - 02
Ph : 2706949 Cell : 94415 16699

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
Mr. INDIA TAILORS (DESIGNERS)
D.No. 46-15-42, Dondaparthy Main Road, VSP - 16 Ph : 0891-6621064
Mob. : 810 6766744

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
**లియో టైలర్స్**
సంఘం ఆఫీస్సు బస్సుస్టాఫ్, అక్కయ్యపాలెం, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం - 16
99669 08202, 90307 37308

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
**Sunny Tailors**
Dondaparthi, Akkayyapalem Road, VSP- 16
Gents Tailors
K. SATYANARAYANA
90520 78876

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
కస్టమర్ దేవుళ్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు
టైలర్స్‌డే సందర్భంగా శుభాకాంక్షలు
**వరుణ్ ఫ్యాషన్ డిజైసింగ్ టైలర్**
టిపిటి కోలనీ రోడ్డు, ఎం.ఆర్.ఓ. ఆఫీసు రోడ్డు, అభిరుచి స్వీట్స్, సీతామ్మధార, విశాఖపట్నం.
సెల్ : 89773 55826

**టైలర్స్ డే శుభాకాంక్షలు**
ఉపాధి కోర్సులు
- బ్యూటీషియన్
- ఫ్యాషన్ డిజైనింగ్ ; టైలరింగ్
- హోటల్ మేనేజ్‌మెంట్
- ప్రీ-ప్రైమరీ టీచింగ్ ట్రైనింగ్ (మాంటీస్సొరి)
- ఎమ్.ఎస్.ఆఫీస్ CAD
- కంప్యూటర్ హార్డ్‌వేర్
- DTP & Photoshop
- Tally-ERP 9, C,C++
- సెల్ రిపేరింగ్

RAJIV INSTITUTE
Ph : 94403 01948

# రికార్డుల రారాజు కోహ్లీ

## కెప్టెన్‌గా అత్యధిక పరుగులు




ముంబయి: భారత క్రికెట్ జట్టు సారథి, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ ఖాతాలో మరో అరుదైన ఘనత వచ్చి చేరింది. ఓ విదేశీ పర్యటనలో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్ల జాబితాలో కోహ్లీ రెండో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

సఫారీ గడ్డపై కోహ్లీ సేన పర్యటన ముగిసింది. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను కోల్పోయిన భారత్ ఆ తర్వాత జరిగిన వన్డే, టీ20 సిరీస్‌లను సొంతం చేసుకుంది. వెన్ను నొప్పి కారణంగా దక్షిణాఫ్రికా-భారత మధ్య జరిగిన చివరి టీ20కి మాత్రమే కోహ్లీ విశ్రాంతి తీసుకున్నాడు. మిగతా అన్ని మ్యాచ్‌లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో 14 ఇన్నింగ్స్‌ల ద్వారా కోహ్లీ చేసిన పరుగులు 871. ఇందులో నాలుగు శతకాలు, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. దీంతో కోహ్లీ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ అలెన్ బోర్డర్ రికార్డును అధిగమించాడు. 1985లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన ఆసీస్ జట్టుకు నాయకత్వం వహించిన బోర్డర్ 14 ఇన్నింగ్స్‌ల ద్వారా 785 పరుగులు సాధించాడు.

దక్షిణాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ 2003లో ఇంగ్లాండ్ పర్యటనలో 16 ఇన్నింగ్స్‌ల ద్వారా 937 పరుగులు సాధించి.. విదేశీ పర్యటనల్లో కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కోహ్లీ (14 ఇన్నింగ్స్‌లు, 871 పరుగులు), బోర్డర్ (14 ఇన్నింగ్స్‌లు, 785 పరుగులు), అలెస్టర్ కుక్ (13 ఇన్నింగ్స్‌లు, 769 పరుగులు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# సౌదీ మహిళలు.. ఇక సైన్యంలో..

**మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి**
**ప్రభుత్వం సంచలన నిర్ణయమిది**
**పబ్లిక్ సెక్యూరిటీ జనరల్ డైరెక్టరేట్ వెల్లడి**

మనామా: సౌదీ అరేబియా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. చరిత్రలో తొలిసారి సౌదీ అరేబియాలోని మహిళలు సైన్యంలో చేరేందుకు అవకాశం కల్పిస్తోంది. మహిళలపై పలు ఆంక్షలు విధించే సౌదీ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

సైన్యంలో చేరాలని ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం గత వారం ప్రకటన చేసింది. గురువారం (మార్చి 1వ తేదీ) దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

సైన్యంలో చేరాలనుకునే మహిళలకు కచ్చితంగా సౌదీ పౌరసత్వం ఉండాలని, సౌదీలో పెరిగి ఉండాలని, హైస్కూల్ లేదా దానితో సమానమైన చదువు కలిగి ఉండాలని నిబంధనలు విధించింది. అభ్యర్థి వయసు 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలని, కనీసం 155సెంటీమీటర్ల పొడవు ఉండాలని, దానికి తగిన బరువు ఉండాలని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది.

పరీక్ష పాసైన తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూ , మెడికల్ పరీక్షలు ఉంటాయని తెలిపింది. అలాగే అభ్యర్థి సౌదీయేతర వ్యక్తిని వివాహం చేసుకుని ఉండకూడదని కూడా నిబంధన విధించారు. ఎంపికైన మహిళలను రియాద్, మక్కా, మదీనా, ఖాసీమ్, అస్సెర్, అల్ బహా, ఈస్ట్రన్ ప్రావిన్స్‌లలో నియమిస్తామని పబ్లిక్ సెక్యూరిటీ జనరల్ డైరెక్టరేట్ వెల్లడించారు.

# మార్చి 1 నుంచి శతచండీ యజ్ఞం

అమెరికా: లోక కల్యాణం కోసం వచ్చే నెల 1 నుంచి 11 వరకు అమెరికాలో శతచండీ యజ్ఞం నిర్వహించనున్నారు. కాలిఫోర్నియా రాష్ట్రంలోని లివర్‌మోర్‌లోని శివవిష్ణు ఆలయంలో మార్చి 1 నుంచి 11 వరకు అతిరుద్ర, అలాగే మార్చి 1 నుంచి 10 వరకు శతచండీ యజ్ఞాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ మహత్తర యజ్ఞాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శతచండీ యాగం చివరి రోజున శివపార్వతుల కల్యాణం, అతిరుద్రంతో ఈ వేడుకలు ముగుస్తాయి.

## ఆగ్నేయా దేశాల అభివృద్ధిలో

# భారతీయ సంస్కృతి ప్రభావం




సాగర్‌నగర్: ఆగ్నేయాసియా దేశాల జాతి అభివృద్ధిలో, నాగరికత మార్పులో భారతీయ సంస్కృతి, వేద విజ్ఞానం, బౌద్ధం గణనీయమైన ప్రభావాన్ని చూపాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చి ఛైర్మన్, ప్రముఖ తత్వవేత్త ప్రొఫెసర్ ఎస్.ఆర్.భట్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. ప్రాచీన కాలంలో భారతదేశం వేద విజ్ఞానంలో ప్రపంచానికి మార్గదర్శిగా ఉందని ముఖ్యంగా వాణిజ్య సంబంధాలను దేశ సంస్కృతి వారధిగా పనిచేసిందన్నారు. తిరిగి భారత ఆగ్నేయాసియా దేశాల మధ్య ప్రజలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. కార్యక్రమానికి గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు అధ్యక్షత వహించగా ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు గౌరవ అతిధిగా హాజరయ్యారు.

**మహాత్మాగాంధీ-భగవద్గీత ఎగ్జిబిషన్:**

కార్యక్రమంలో భాగంగా హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధి-భగవద్గీత అనే అంశంపై దృశ్య, శ్రవణ ప్రపదర్శనను ఏర్పాటు చేశారు. మార్చి 2వ తేది వరకు ప్రదర్శన సందర్శకుల కోసం తెరచి ఉంచుతామని ఇన్‌చార్జి డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ తెలిపారు.

## రుణాలు ఎగ్గొడుతున్నవి

# ప్రైవేటు సంస్థలే కదా!

**- పాలనా విధానాలు పటిష్ఠంగా లేదు- పిఎన్‌బిపై బురద చల్లొద్దు**
**ఎస్‌బీఐ ఛైర్మన్ రజనీశ్ కుమార్**

హైదరాబాద్: అద్దాల మేడల్లో ఉండేవారు అవతలి వారిపై రాళ్లు విసరొద్దు అని ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటు పరం చేయాలని డిమాండ్ చేస్తున్న విమర్శకులపై భారతీయ స్టేట్ బ్యాంకు ఛైర్మన్ రజనీశ్ కుమార్ విరుచుకుపడ్డారు. ప్రభుత్వ సంస్థల్లోనే అత్యున్నత పరిపాలనా ప్రమాణాలు పాటిస్తున్నారని... ఇప్పుడున్న మొండి బకాయిలు, తక్కువ స్థాయి ప్రమాణాలున్న కేసులు దాదాపు ప్రైవేటు రంగంలోనే ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రైవేటు రంగంలోని సంస్థల్లో కార్పొరేట్ పరిపాలనా విధానాలు చాలా బాగుంటే ప్రభుత్వ రంగంలోని ఏ సంస్థ ఇప్పుడు ఎన్‌సీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్) వద్ద ఉందో చెప్పాలి అని రజనీశ్ అన్నారు. ప్రస్తుతం లా ట్రైబ్యునల్ వద్ద ఉన్న కంపెనీలన్నీ ప్రైవేటువే కదా అని ఉదహరించారు.

రుణ ఎగవేతదారులంతా వారి పరిశ్రమకు సంబంధించిన సంఘాల్లో ముందు వరుసలో కూర్చుకుంటారు. అందరికీ హితబోధలు చేస్తారు. ఈ కాలంలో జరుగుతున్నదంతా ఇదే కదా అని రజనీశ్ పేర్కొన్నారు. ఎగవేత దారులంతా ముందు వరుసలో బ్యాంకర్లంతా వెనక వరుసలో ఎందుకు కూర్చోవాలని ఆయన ప్రశ్నించారు. వజ్రాల వ్యాపారి, విలాస పురుషుడు నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.11,400 కోట్ల మేర మోసం చేసి విదేశాలకు పారిపోయిన నేపథ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పాలనా విధానాలు పటిష్ఠంగా లేవని, ప్రమాణాలు ఘోరంగా ఉన్నాయని, ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎక్కువగా అవసరం లేదని కొటక్ మహీంద్రా బ్యాంకు ఎక్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఉదయ్ కొటక్ విమర్శించారు.

మరికొందరు వ్యాపార వేత్తలు సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆసీస్‌తో తలపడే టీమిండియా జట్టిదే




ముంబయి: వచ్చే నెల సొంతగడ్డపై ఆసీస్‌తో తలపడే భారత మహిళల జట్టును బీసీసీఐ ప్రకటించింది. మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు కెప్టెన్, వైస్‌కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య మార్చి 12 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. వడోదర వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.

సఫారీ గడ్డపై వన్డే, టీ20 సిరీస్‌లను కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు రెట్టించిన ఉత్సాహంతో ఆసీస్‌తో పోరుకు సిద్ధమౌతోంది. దక్షిణాఫ్రికా పర్యటనలో గాయపడిన స్టార్ బౌలర్ జులన్ గోస్వామి ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు దూరమైంది.

జట్టు: మిథాలీ రాజ్ (కెప్టెన్), హర్మన్‌ప్రీత్ కౌర్ (వైస్ కెప్టెన్) స్మృతి మంధాన, పూనమ్ రౌత్, వేద కృష్ణమూర్తి, రోడ్రిక్స్, మోనా మిశ్రం, సుష్మా వర్మ (వికెట్ కీపర్), రాజేశ్వరి గైక్వాడ్, శిఖా పాండే, సుకన్య పరిద, పూజ, దీప్తి శర్మ.

**షెడ్యూల్:**

తొలి వన్డే - మార్చి 12న - వడోదర
రెండో వన్డే - మార్చి 15న - వడోదర
మూడో వన్డే - మార్చి 18న - వడోదర

# నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

**- విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం**
**- కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్**

దిల్లీ: దేశవిద్యా వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుడుతున్నట్లు కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అవసరం లేని సిలబస్‌ను తొలగించే యోచనలో ఉన్నట్లు దిల్లీలో ఆయన చెప్పారు. మానవత్వపు విలువలను అందించే విద్యను భావిభారతానికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.




# 40 ఏళ్ల చంద్ర ప్రస్థానం












VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com